పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 61 మంగళవారం 2-6-2026 పేజీలు 12 వేల 5/-

### సుప్రీంకోర్టుకు ఐదుగురు

## కొత్త జడ్జీలు...

**కొలీజియం సిఫార్సులకు ఆమోదం**



**న్యూఢిల్లీ, జూన్ 1 మీడియా టుడే**

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కొలీజియం ఇటీవల సిఫార్సు చేసిన పేర్లకు కేంద్రం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. కొత్తగా నియమితులైన వారిలో సీనియర్ న్యాయవాది వి మోహన, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరి నియామకాలతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య మరింత బలపడనుంది. న్యాయవ్యవస్థలో అనుభవజ్ఞులైన వ్యక్తులకు అవకాశం కల్పించడం ద్వారా న్యాయపరమైన వ్యవహారాల పరిష్కారానికి మరింత వేగం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ జాబితాలో వి మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాదిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె 1988లో కోయంబత్తూరు న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల న్యాయ విద్యా కోర్సులో తొలి బ్యాచ్ విద్యార్థిగా చదువు పూర్తి చేశారు. అనంతరం ప్రముఖ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్ వద్ద జూనియర్‌గా పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. 1996లో అడ్వకేట్ ఆన్ రికార్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా న్యాయవాద వృత్తిని కొనసాగించారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో కపిల్ సిబల్, కేకే వేణుగోపాల్, పి చిదంబరం, అరుణ్ జైట్లీ, అంద్యార్జున వంటి ప్రముఖ న్యాయవాదులతో కలిసి అనేక కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. 2015 ఏప్రిల్ 23న ఆమెకు సీనియర్ న్యాయవాది హోదా లభించింది. వి మోహన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడంతో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం మరింత బలోపేతమైంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో మహిళా జడ్జిల సంఖ్య రెండుకు చేరింది. న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న సంకేతంగా ఈ పరిణామాన్ని న్యాయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కొత్త న్యాయమూర్తుల నియామకాలతో సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియకు ఊతం లభించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో విభిన్న అనుభవాలు కలిగిన న్యాయమూర్తులు చేరడం వల్ల న్యాయ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రతి గింజా కొనుగోలు చేస్తాం..

**- రైతులకు సీఎం భరోసా - ధాన్యం కొనుగోలుపై స్పష్టత - తుమ్మిడిహెట్టిపై కేంద్రానికి విజ్ఞప్తి**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 1 మీడియా టుడే**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, తడిసిన ధాన్యానికి కూడా కనీస మద్దతు ధర అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి విమర్శించారు. కేవలం మద్దతు ధర ప్రకటించడం సరిపోదని, రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం కూడా కేంద్రం బాధ్యత అని అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇచ్చే ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేయనున్నామని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని, కొనుగోలు ప్రక్రియలో రెండు రోజులు ఆలస్యం జరిగినా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిన మొక్కజొన్న, జొన్నలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను కూడా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఏడాది కాలంగా చర్చలకు ప్రయత్నిస్తున్నప్పటికీ స్పందన రావడం లేదని అన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. మహారాష్ట్రతో సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోందని సీఎం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మధ్యవర్తిత్వం వహించి పరిష్కారానికి దోహదపడాలని కోరారు. తెలంగాణ పట్ల వివక్ష కొనసాగితే తదుపరి కార్యాచరణను జూన్ 15 తర్వాత ప్రకటిస్తామని హెచ్చరించారు. సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కూడా ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని గూడాలు, తండాల్లో గుడిసెలు లేకుండా చేయడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రెండో విడతగా మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ

**- ముప్పై ఐదుగురికి అవకాశం - లోక్ భవన్ కార్యక్రమం - మరో విస్తరణకు అవకాశం**



**కోల్‌కతా, జూన్ 1 మీడియా టుడే**

పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన సువేందు అధికారి నాయకత్వంలోని ప్రభుత్వం తాజాగా మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం ముప్పై ఐదుగురు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని లోక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ ఆర్ ఎన్ రవి నూతన మంత్రులతో ప్రమాణం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టనున్న ఈ మంత్రులు తమ పదవీ బాధ్యతలను త్వరలో స్వీకరించనున్నారు. మంత్రివర్గ విస్తరణ ద్వారా పాలనలో మరింత వేగం తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ నూట అరవై నాలుగు ఉపనిబంధన ఒకటి ప్రకారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో మొత్తం నలభై నాలుగు మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా ముప్పై ఐదుగురికి చోటు కల్పించడంతో ముఖ్యమంత్రితో కలిపి మంత్రివర్గ సభ్యుల సంఖ్య నలభై ఒకటికి చేరింది. దీంతో ఇంకా ముగ్గురు సభ్యులకు అవకాశం మిగిలి ఉండటంతో భవిష్యత్తులో మరోసారి మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత నెల తొమ్మిదో తేదీన సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిశిత్ ప్రణామిక్, అశోక్ కీర్తనియా, క్షుదిరామ్ టూడు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇప్పుడు జరిగిన విస్తరణతో ప్రభుత్వానికి మరింత విస్తృతమైన మంత్రివర్గ బలం లభించింది. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో దీపక్ బర్మాన్, తపాస్ రాయ్, శంకర్ ఘోష్, మనోజ్ కుమార్ ఒరావోన్, గౌరీ శంకర్ ఘోష్, స్వపన్ దాస్ గుప్తా, కల్యాణ్ చక్రవర్తి, అరుప్ కుమార్ దాస్, దూద్ కుమార్ మోండల్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ చట్టోపాధ్యాయ్, అర్జున్ సింగ్, మాలతీ రావా రాయ్, రాజేష్ మహతా, ఇంద్రాని ఖాన్, కౌషిక్ చౌదరి, గార్గి దాస్ ఘోష్, భాస్కర్ భట్టాచార్య తదితరులు ఉన్నారు. అలాగే దిబాకర్ ఘరామి, సుమన సర్కార్, జోయెల్ ముర్ము, అశోక్ దిండా, ఆనందమయ్ బర్మన్, హరేకృష్ణ బేరా, శంతను ప్రమాణిక్, ఉమేష్ రాయ్, పూర్ణిమా చక్రవర్తి, మౌమితా బిశ్వాస్ మిశ్రా, కలితా మాజి, బిషాల్ లామా, అజయ్ కుమార్ పొద్దార్, బిరాజ్ బిశ్వాస్, దీపాంకర్ జానా, అమైరా కిస్కు, నదియార్ చాంద్ బౌరి కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విస్తరణతో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# స్వనిధితో వ్యాపారాభివృద్ధి..

**- చిరు వ్యాపారులకు అండ - డిజిటల్ చెల్లింపుల విప్లవం**




**న్యూఢిల్లీ, జూన్ 1 మీడియా టుడే**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి పథకం దేశవ్యాప్తంగా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఎలాంటి హామీ అవసరం లేకుండా రుణాలు అందించడం ద్వారా ఈ పథకం లక్షలాది కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. 2020లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1.12 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. దేశంలోని నగరాలు, పట్టణాల్లో నివసించే 75 లక్షలకుపైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 17 వేల 800 కోట్ల రూపాయలకు పైగా రుణాలు పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పథకానికి వస్తున్న విశేష ఆదరణను దృష్టిలో ఉంచుకుని దీనిని మరో నాలుగేళ్ల పాటు పొడిగిస్తూ 2030 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. చిన్న వ్యాపారులకు ఆర్థికంగా బలాన్నివ్వడంతో పాటు స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. పీఎం స్వనిధి పథకం డిజిటల్ లావాదేవీల విస్తరణలో కూడా విశేష ఫలితాలు సాధించింది. దేశవ్యాప్తంగా 55 లక్షలకుపైగా లబ్ధిదారులు డిజిటల్ వేదికలతో అనుసంధానమయ్యారు. వీరు కలిపి 841 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించగా, వాటి మొత్తం విలువ 8.96 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు అందించిన నగదు ప్రోత్సాహకాలు, వడ్డీ రాయితీల రూపంలో లబ్ధిదారులకు సుమారు 800 కోట్ల రూపాయల ప్రయోజనం లభించింది. ఈ పథకం కింద మూడు దశల్లో ఎలాంటి గ్యారెంటీ లేకుండా 15 వేల రూపాయలు, 25 వేల రూపాయలు, 50 వేల రూపాయల వరకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలు అందిస్తున్నారు. రెండో దశ రుణాన్ని విజయవంతంగా చెల్లించిన వ్యాపారులకు 30 వేల రూపాయల పరిమితితో యూపీఐ అనుసంధానిత రూపే క్రెడిట్ కార్డు అందిస్తున్నారు. అలాగే స్వనిధి సే సమృద్ధి కార్యక్రమం ద్వారా లబ్ధిదారులను పలు కేంద్ర సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తున్నారు. వ్యాపారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలపై ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నారు. దీనివల్ల వ్యాపార నిర్వహణలో మెరుగైన అవగాహన పెరగడంతో పాటు ఆదాయ వృద్ధికి దోహదపడుతోంది. వ్యాపార కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం లబ్ధిదారుల్లో పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. 2023, 2025 సంవత్సరాల్లో నిర్వహించిన స్వతంత్ర ప్రభావ అంచనా అధ్యయనాల ప్రకారం ఈ పథకం లబ్ధిదారుల వార్షిక ఆదాయం సగటున 20 శాతం మేర పెరిగినట్లు వెల్లడైంది. లబ్ధిదారుల్లో 46 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. అలాగే సుమారు 70 శాతం మంది వెనుకబడిన వర్గాలకు చెందినవారు కావడం ఈ పథకం సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని స్పష్టం చేస్తోంది. ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పీఎం స్వనిధి పథకం లక్షలాది వీధి వ్యాపారుల జీవితాల్లో విశేష మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. నమ్మకం, గౌరవం, సాధికారతకు ప్రతీకగా ఈ పథకం నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నాల్కో పనితీరుపై సమీక్ష..

**అధికారులతో కీలక సమావేశం**

**ఉత్పత్తి సామర్థ్యంపై దృష్టి**

**స్వావలంబన భారత్ లక్ష్యం**

**కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, జూన్ 1 : మీడియా టుడే**



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి జాతీయ అల్యూమినియం సంస్థ నాల్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంస్థ ప్రస్తుత కార్యకలాపాలు, ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో నాల్కో ఉత్పత్తి సామర్థ్యం, గనుల నిర్వహణ, ముడి పదార్థాల లభ్యత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష జరిగింది. దేశ ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా ఖనిజ, లోహ రంగాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడం, ఖనిజాలు నుంచి తుది ఉత్పత్తుల వరకు విలువ ఆధారిత వ్యవస్థను మరింత బలపరచడం అత్యంత అవసరమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చేందుకు సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఖనిజ వనరుల భద్రత, స్థిరమైన అభివృద్ధి, దేశీయ ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో నాల్కో కీలక పాత్ర పోషించాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన స్వావలంబన భారత్, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాల సాధనలో నాల్కో పాత్ర ఎంతో కీలకమని కిషన్ రెడ్డి అన్నారు. దేశీయ పరిశ్రమల బలోపేతం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, ఖనిజ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో సంస్థ ముందుండాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతికత వినియోగం, వనరుల సమర్థ నిర్వహణ ద్వారా నాల్కో దేశ అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషిస్తుందని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ దిశగా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో దేశానికితెలంగాణ మార్గదర్శకం

## నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొడాలి గోవిందరావు



**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**

13నెలల్లో లక్ష ఇళ్లు పూర్తి చేసిమరో రెండు నెలల్లో మరో రెండు లక్షలు పూర్తిచేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని .నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలిగోవిందరావు వెల్లడించారు సోమవారం ఆయన నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధులతోమాట్లాడుతూ .సోమవారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండవ విడతకు శ్రీకారం. కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాలుఈ ఏడాది 3.50 లక్షల ఇళ్ల మంజూరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగాపేదల సొంతింటి కలలను నెరవేర్చరని గోవిందరావు చెప్పారు. ఉచితంగా ఐదు లక్షల రూపాయిలతో భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు కేవలం గృహ నిర్మాణ కార్యక్రమంమాత్రమే కాకుండా పేద కుటుంబాల జీవితాలను మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందని చెప్పారు.స్వతంత్ర భారత చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు,సలహాలు సూచనల మేరకు భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టి తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.సోమవారంఆసిఫాబాద్ జిల్లా కరమెర మండలం కొరారి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండవ విడతకుశ్రీకారంచుట్ట బోతున్నార ని కొడాలి చెప్పారు. కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని,రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ల మంజూరుతో రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5500 నుంచి 6,500 ఇళ్లను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. ఐటిడిఎ ప్రాంతాల్లోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 1500 వరకు ప్రభుత్వంమంజూరు చేసిందని. ఆశించిన స్థాయిలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణకార్యక్రమం విజయవంతమైందని గత ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారని,ఈ 13 నెలల్లో లక్ష ఇళ్లను పూర్తి చేసుకొని మరో ఒకటి రెండు నెలల్లో మరో రెండు లక్షలఇళ్లుపూర్తికాబో తున్నాయని కొడాలి చెప్పారు.ఇది ఏరకంగా చూసినా దేశానికేఆదర్శవంతంగా ఒక రోల్ మోడల్గా నిలుస్తుందని అన్నారు.ఈ ఏడాది 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లకు రాష్టం లోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక ప్రణాళికా బద్ధంగా మొదటి విడతలో ఎదురైన మంచి చెడులను పరిగణనలో తీసుకొని మరింత పటిష్టంగా రెండోవిడత కార్యక్రమాన్ని ప్రభుత్వంఅమలు చేస్తుందన్నారు.దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగిస్తున్నప్పటికీ,తెలంగాణ ప్రభుత్వం మాత్రం పేదవాడి ఇల్లు ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో స్వంత నిధులతో ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం కేవలం రూ.72 వేలే, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తున్నా,తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని గోవిందరావు చెప్పారు .వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజురై, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి, 2023 లో గృహ లక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరై ఇప్పటికీ పూర్తి చేసుకోలేకపోయిన వారికి రెండవ విడతలో ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవడానికి అవసరమయ్యే ఆర్థికసాయాన్ని రాష్ట్రప్రభుత్వంఅందిస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ పథకంలో 20వేల రూపాయిల వరకు ఆర్థికసాయం పొందినవారికి కూడాఈ విడతలో ఇండ్ల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కోడలి గోవిందరావు వెల్లడించారు.

# అంబేద్కర్ఎక్కడ.ఎన్టీఆర్ ఎక్కడసోయిఉండి మాట్లాడాలిరేవంత్ రెడ్డి

## మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం

**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**

ఢిల్లీ నుంచి పల్లె ప్రతీవీధిలోఒకటే ప్రశ్న. ఇదితెలంగాణ ఆత్మగౌరవమా లేకపాలకులఅహంకారమా మైత్రివనంచౌరస్తాలోవిగ్రహంపెట్టి ,ఏదోఘనత సాధించినట్లు మైకుముందురేవంత్ రెడ్డిచేసిన కామెంట్స్ సిగ్గుచేటని వీరభద్రం పేర్కొన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ .సామాజిక అణచివేతపైకలంపట్టి దేశానికిదిక్సూచిగానిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో ఎన్టీఆర్నిపోల్చడమా అనిఆయన ప్రశ్నించారు.పులితోలు కప్పుకున్నంత మాత్రాననక్క పులి కాలేదని అన్న సామెత మరిచిపోయావా రేవంత్ రెడ్డి? మాట్లాడేటప్పుడు కొంచమైనా సోయి ఉండాలని వీరభద్రం చెప్పారు. భారత రాజ్యాంగాన్ని లిఖించిన యుగపురుషుడు అంబేద్కర్ ఎక్కడ?కేవలం సినిమా రంగం,ఒక వర్గం రాజకీయాలకే పరిమితమైన,ఎన్టీఆర్ ఎక్కడ?కేవలం ఎన్నికల ఓట్ల కోసం ఇంత దిగజారుడు పోలికలా అని అన్నారు.అంబేద్కర్ ని అవమానించడం కాదా అని ఆయన ప్రశ్నించారు.మూసీలో తొక్కేస్తావాఎవరిని బెదిరిస్తున్నావ్ గుర్తుంచుకో ఇది తెలంగాణరాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు వెళ్లి, ప్రాణాలను పణంగా పెట్టినఉద్యమ కారులుప్రశ్నిస్తే.పాలకుల నోట అహంకారపు మాటలా?ఎన్టీఆర్ విగ్రహాన్ని



టచ్ చేస్తేమూసీనదిలోతొక్కిపడేస్తాఅంటావా? ఎవరిని ఉద్దేశించి ఈ హెచ్చరికలు రేవంత్రెడ్డి.వందలాది మంది అమరుల త్యాగాల పునాదుల మీద కుర్చీ ఎక్కి. ఈరోజుఅదేఉద్యమకారులను మూసీలో తొక్కుతామని బెదిరిస్తావా?ఇది తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని అవమానించడమేనని వీరభద్రం తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ గడ్డపై తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలైన..ప్రొఫెసర్ జయశంకర్ గారు,కొమరం భీమ్,చాకలి ఐలమ్మ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాలను పెట్టే ధైర్యం అక్కడి పాలకులు చేయగలరా అని వీరభద్రం ప్రశ్నించారు.అక్కడ లేని ఉదారవాదం,ఇక్కడ తెలంగాణ గడ్డపైనే ఎందుకు వర్ధిల్లుతోంది?ఇది కేవలం సెటిలర్ల ఓట్ల కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే నని వీరభద్రం పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా సందర్శించ లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని. రేవంత్ రెడ్డిని మాలల ద్రోహిగా ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్రంలోని మాలలు ఎదురుచూస్తున్నారని వీరభద్రం చెప్పారు.

# బండి సంజయ్ కోసం మండు టెండలు లెక్క చేయకుండా

# సైకిల్ యాత్ర చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు జాతీయవాది

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రల నుండి కాపాడటంతో పాటు ఆయనకు మానసిక ప్రశాంతత కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన 46 సంవత్సరాల జాతీయ వాది పెరుగు వెంకటేశ్వర్లు " సైకిల్ యాత్ర " చేపట్టారు. తిరుపతి అలిపిరి వద్ద గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని " శక్తి సంకల్ప యాత్ర " పేరుతో గత నెల 25 న . సైకిల్ యాత్ర ప్రారంభించారు తిరుపతి మీదుగా మొదలైన సైకిల్ యాత్ర ఒంటిమిట్ట, కడప,నంద్యాల, మైదుకూరు, కర్నూలు మీదుగా తెలంగాణలో అడుగుపెట్టారు అలంపూర్ మీదుగా పెబ్బేరు, జడ్చర్ల, బాలానగర్, షాద్ నగర్, శంషాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రతిరోజు సగటున 85 కిలోమీటర్ల చొప్పున సైకిల్ తొక్కుకుంటూ సోమవారం హైదరాబాద్ కు చేరుకున్నారు వాస్తవానికి తిరుపతి నుండి కరీంనగర్ వరకు శక్తి సంకల్ప యాత్ర చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు. బండి సంజయ్ కుమార్ హైదరాబాద్



లోనే ఉన్నారని సమాచారం రావడంతో నేరుగా బంజారాహిల్స్ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి చేరుకున్నారు. పెరుగువెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర గురించి బీజేపీ కార్యకర్తల నుండి సమాచారం అందుకున్న బండి సంజయ్ పెరుగు వెంకటేశ్వర్లును తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు.తాను జాతీయ వాదినని, జాతీయ వాదులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టానని ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు సంజయ్ కు తెలిపారు మండుటెండను లెక్క చేయకుండా జాతీయ వాదులకు అండగా నిలుస్తూ పెరుగు వెంకటేశ్వర్లు చేస్తున్న "శక్తి సంకల్ప యాత్ర" అభినందనీయమన్నారు. అనంతరం పెరుగు వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించి భోజన ఆతిథ్యమిచ్చారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం**

**దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా జూన్01( మీడియా టుడే)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో జాప్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారుసోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు .ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37,ఇతర శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు



కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారుప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడె జానకిరామయ్య కుటుంబాన్నిపరామర్శించిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు



**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని బుద్దారంలో గ్రామంలోఇటీవల మరణించిన కోడె జానకిరామయ్యదశదిన కర్మ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు.హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలవేసినివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య,నంబురి రామారావు,కనమర్లపూడి రామారావు, ఆరెకట్ల కొండలరావు.నల్లానిమల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి ఆంత్య పుష్కరాలలో సరస్వతి నవరత్నమాల హారతి కార్యక్రమం వీక్షించిన. రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పూజ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 1**

జిల్లాలోని మహదేవపూర్ మండలం కాలేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు 11వ రోజు ఆదివారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతి స్వామి సరస్వతి నవరత్న మాలా హారతిని వీక్షించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. స్వామి మాట్లాడుతూ, భక్తులు సరస్వతి పుష్కర స్నానం ఆచరించి స్వామివారి అనుగ్రహం పొందాలని, దేశ ప్రజలందరూఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.లిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్" మాట్లాడుతూ గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి పుష్కరాలు ప్రారంభించారని, ఈసారి గవర్నర్ చేతుల మీదుగా అంత్య పుష్కరాలుగా ప్రారంభమవడం గర్వకారణమని తెలిపారు.లిరాష్ట్ర ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు"మాట్లాడుతూ లక్షలాది భక్తులు పాల్గొంటున్న ఈ మహోత్సవం విజయవంతంగానిర్వహించడంలో అన్ని శాఖల సమన్వయం కీలకమని పేర్కొన్నారు.భక్తులు సరస్వతి నదిలో పుణ్యస్నానం చేసి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని జ్ఞానం, మోక్షం పొందాలని ఆశిస్తూ పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.గత 11 రోజులుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు.వచ్చే సంవత్సరం రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేయి కోట్లు గోదావరి పుష్కరాలకు కేటాయించిన ట్లు తెలిపారు. కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి 200 కోట్ల నిధులు మంజూరుచేసినట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్,ఎస్పీ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరిగాయని అభినందించారు.భక్తజనంతో కొనసాగుతున్న కాళేశ్వరం కిక్కిరిసిపోగా, కాశీ పండితులచే సరస్వతి నవరత్న మాలా హారతి, సరస్వతి మాతా దర్శనం భక్తులను ఆధ్యాత్మికంగా మంత్ర ముగ్ధులను చేసింది అని వారు తమ ఆశా బావ వ్యక్తం చేశారు.

## యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అల్లంల చంటి యాదవ్ నియామకం

**ములుగు జిల్లా (ఏటూరునాగారం మండలం) రోయ్యూరు జూన్01( మీడియా టుడే)**



ములుగు జిల్లా యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అల్లంల చంటి యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.చంటి యాదవ్ జిల్లాలోని యాదవులు, బీసీల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ, ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.కృతజ్ఞతలు మరియు భవిష్యత్ కార్యాచరణ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు అల్లంల చంటి యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తనకు సహకరించిన మంత్రి సీతక్క గారికిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్ గారికిములుగు జిల్లా అధ్యక్షులు జక్కుల రేవంత్ యాదవ్ గారికివంగ రవి యాదవ్ గారికికట్టెకోల వెంకటేష్ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా చంటి యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో యాదవ చైతన్య వేదికను మరింత బలోపేతం చేస్తానని ప్రకటించారు. యాదవులు, బీసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల సాధన కోసం సాగే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటానని స్పష్టం చేశారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మినిట్ టూ మినిట్ కార్యక్రమాన్ని అక్కడ బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్1**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహిం చడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిధి 2వ తేదీ ఉదయం 7:25 గంటలకు కేటీపీపీ చెల్పూర్‌లోని గోదావరి విశ్రాంతి భవనం నుండి బయలుదేరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని తెలిపారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయానికి చేరుకునిఐడీఓసీ వద్ద గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరణ అనంతరం, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్నిఆవిష్కరించి, జాతీయ గీతం మరియు తెలంగాణ గీతం ఆలాపనలో పాల్గొంటారని తెలిపారు. తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి రాష్ట్ర సాధనలో అమరుల కుటుంబ సభ్యులను సత్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు అనంతరం హైటీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఉదయం 7.30 గంటల వరకు ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## పొగాకు నివారణ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 1 :**

ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ జాతీయ పొగాకు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధూమపానం ఇతర చెడు అలవాట్లు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి ప్రభావంతో రూపొందించిన పోస్టర్ నీ ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, సి ఐ సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి ప్రజలు ధూమపానంకు, మత్తు పదార్థాల వంటి వాటికి దూరంగా ఉండాలని వాటి వల్ల మన శరీరంలో వివిధ రకాల వ్యాధుల ప్రభావం ను కలిగి హానీ చేస్తాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ పట్వారీ తులసి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు, మద్యం, డ్రగ్స్ వంటి అలవాటు వల్ల జీవితంలో అనారోగ్యం నీ కలిగిస్తాయని జీవన విధానాన్ని దెబ్బ తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పర్యావరణ ఉత్సవాలు కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**

**ఎస్పీ , డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :**

వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం ద్వారా అధిక స్థానాల్లో గెలవాలి

**-ఖమ్మం సిపిఎం పార్టీ డివిజన్ వర్క్ షాప్ ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గతంలో ఖమ్మం నగరంలో సమర్థవంతమైన పాలన అందించిన ఘనత సిపిఎం పార్టీకి వుంది అని, ప్రజలకు మరింత చేరువగా వుండటం ద్వారా వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో పార్టీ గెలవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి అని సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. సోమవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ జిల్లా కమిటీ సభ్యులు భుక్యా శ్రీనువాసురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో నుంచి బివి రాఘవులు హాజరు అయి క్యాడర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ గా చిర్రావూరి లక్ష్మి నర్సయ్య, ఆతర్వాత కాలంలో మరోసారి మున్సిపల్ ఛైర్మన్ గా సమీనా అఫ్రోజ్ చిత్తశుద్ధితో నిజాయితీగా, అత్యంత సమర్థవంతంగా పరిపాలన చేశారు అని తెలిపారు. భవిష్యత్ ఖమ్మం నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆనాడే త్రాగు నీరు సౌకర్యం, విశాలంగా రహదారులు, తదితర మౌలిక సదుపాయాలు ఆ కాలంలోనే ప్రజల అవసరాలకు తగ్గట్టుగా కల్పించారు అని తెలిపారు. ఈరోజు ఖమ్మం నగరంలో ఏ సమస్యలు వచ్చినా ప్రజల వైపు నిలబడి నిత్యం ఆందోళనలు చేయడం ద్వారా మరింతగా ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సిపిఎం పార్టీ ఒక కారణం అని తెలిపారు. ప్రజలతో మరింతా మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం రాబోయే ఎన్నికల్లో ద్వారా అధిక స్థానాల్లో కార్పొరేటర్లు గెలవడానికి తగిన ప్రణాళిక చేసుకోవాలి అని సూచించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి దేశ సంపద అంతా అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేసే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని విమర్శించారు. రోజూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాలు పడుతున్నాయి అని ఆరోపించారు. రాబోయే కాలంలో మోడీ వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు విస్తృతంగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, నాయకులు బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, షేక్ జబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, ఎస్ కె నాగులు మీరా, ఉపేంద్రర్, మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు,

# అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కళాశాలగుర్తింపు రద్దు చేయాలి

**-ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఓ రవి బాబు పై చర్యలు తీసుకోవాలి.పి డి ఎస్ యు.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఫీజుల నియంత్రణ అమలు చేయాలని ఇంటర్మీడియట్ ఖమ్మం జిల్లాఅధికారి డిఐఓ రవిబాబుపై చర్యలు తీసుకోవాలి ఖమ్మం జిల్లా కలెక్టర్ దయాకర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. జూన్ నెలలో విద్యాసంస్థలు రిఓపెనింగ్ కావస్తున్నాయి కొన్ని ప్రైవేటు కళాశాలలో ఖమ్మంలో అనుమతులు లేకుండా నడిపిస్తూ అడ్మిషన్ చేస్తున్న జిల్లా అధికారులు ఎందుకు స్పందించట్లేదు వాటిని గుర్తింపు రద్దు చేయాలని వారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలు కళాశాలలో పట్టించుకోకుండా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా కొన్ని ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో నడిపిస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఫీజులో నియంత్రణ చట్టం అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఆ మాట ఎక్కడ పోయింది అని చెప్పి అన్నారు గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దెభవనాలతో నడుపుతూ కిరాయిలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు చదువుకోవాలంటే విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి గురుకులాల్లో ఉంది వెంటనే సొంత భవనాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు విచ్చలవిడిగా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్ చేస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ విద్యా సంస్థలు కాపాడాలని వారు ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు పదివేల 300 కోట్లు విద్యార్థులకు రావాల్సిన ఉన్నాయి వీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుంది ఇప్పటికైనా స్కాలర్షిప్లు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోకుంటే పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ నాయకుల వి శ్వంత్ గాంధీ నరసింహ పాల్గొన్నారు.

# ములుగులో వైభవంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు




**ములుగు జిల్లా జూన్01(మీడియా టుడే)**

ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో సోమవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో పలువురి నూతన ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ఘనంగా ప్రారంభించారు. మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జిల్లాలోని అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలకు మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన గృహాలలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలకు వారు ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులుఈ గృహ ప్రవేశ మహోత్సవంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్నతో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు పొదాల ఓంప్రకాష్, నల్లెల్ల స్వాతి, కేశెట్టి నవీన్, గజ్జెల సుస్మిత, ఎండీ కుతుబుద్ధిన్, సిలువేరు సాంబయ్య, గుంటోజు పావని పాల్గొన్నారు. అలాగే కో ఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు, షర్ఫుద్దీన్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ షకీల్ అహ్మద్, మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు యాసం రవీందర్, ఓడ రాజు, గుగ్గిళ్ళ సుజన్, వీరస్వామి, గూడెపు రాకేష్, కిశోర్, మహేష్, సదయ్య, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే30(మీడియా టుడే):**




ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు. జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే పర్యావరణ కార్యక్రమాల్లో గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు చురుకుగా పాల్గొనాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉండటం గర్వకారణమని, అన్ని శాఖల సమన్వయంతో అటవీ సంరక్షణలో విశేష ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. అనంతరం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించగా, అటవీ శాఖ సిబ్బందికి భద్రతా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా రాజ్యం రావడం ఖాయం

**భవిష్యత్తు కమ్యూనిస్టులదే - పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు**

**. పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 1:**
దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండా కు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం లోని రంగాపురం గ్రామంలో సిపిఐ శాఖా మహాసభ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిరగమళ్ళ కిరణ్ అధ్యక్షుతన ఈ రోజు జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారి విధానం పతనం కాక తప్పదని అని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, పెట్టుబడిదారులకు, అధికారం లో వున్న పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలను చేస్తూ, పేదలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో నేటికీ అమలు చేయలేదని ఆయన అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆయన అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి,మాటలకే పరిమితమైందని,చాలా మంది రైతుల రుణాలు మాఫీ చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగాపురం గ్రామ సిపిఐ నూతన కార్యదర్శి గా కుంభం వెంకటి, సహాయ కార్యదర్శి గా పెద్దోజు అనిల్ చారీ మరియు ఏడుగురి తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని, మరియు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిరగమళ్ళ కిరణ్ ను ఘనంగా సన్మానించారు.ఈ మహాసభ లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ,గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి, పోటు కృష్ణ బాబు, రాజా సాత్విక్, కట్టా అశోక్, పగడాల శ్రీను, శౌరి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఆధార్ తప్పులు సరిచేసి,బిల్లులను విడుదల చేయాలి: సేవలాల్ సేన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 01(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాలో అనేక మంది పేద కుటుంబాలకు ఇళ్లు, స్థల పట్టాలు మంజూరైనప్పటికీ, క్షేత్రస్థాయిలో ఏర్పడిన సాంకేతిక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలువురు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్ నమోదు సమయంలో జరిగిన పొరపాట్ల వల్ల ఒకరి పేరుకు మరొకరి ఆధార్ నంబర్లు నమోదు కావడంతో అసలైన లబ్ధిదారులకు నిధులు అందక బిల్లులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించి, గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ నమోదు లోపాలను సరిచేయాలని, అలాగే స్లాబ్ కొలతల నిబంధనల విషయంలో సడలింపు ఇచ్చి నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, సేవలాల్ రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తుంది

**ఇందిరమ్మ ఇల్లు నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం "**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్1:**
ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం కాటారం మండలం దన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను మరియు గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ భవనం నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బోధనకు గీతం ప్రోత్సాహం

**ఫిజిక్స్ అధ్యాపకుల శిక్షణ ప్రారంభోత్సవంలో గీతం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 1 :**
భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను నాణ్యమైన శిక్షణతో ప్రోత్సహించి, ఆ రంగాన్ని అభివృద్ధి చేయాలనే విద్యాపరమైన బాధ్యతగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు స్పష్టీకరించారు. 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల వృత్తి వికాస కార్యక్రమం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపీఏ) విశాఖపట్నం విభాగం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భౌతికశాస్త్ర రంగంలోని ప్రముఖ నిపుణుల నుంచి అధునాతన భావనలు, ఆచరణాత్మక అనువర్తనాలను నేర్చుకోవడానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల కార్యక్రమ స్వరూపాన్ని గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా వివరిస్తూ, ఉదయం సైద్ధాంతిక చర్చలు, భోజనానంతరం ఆచరణాత్మక శిక్షణ ఉండేలా ఈ కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. పలువురు విద్యా నిపుణులు తమ జ్ఞానం, అనుభవాలను పంచుకుంటారని చెప్పారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ, భౌతికశాస్త్రం అత్యంత ఆకర్షణీయమైన విషయాలలో ఒకటని, అంతిమ జ్ఞానానికి పునాదిగా అభివర్ణించారు. సైన్స్ ఆర్థిక విజయానికి దారితీయదనే (టెకీల వలె బాగా సంపాదించలేము) సాధారణ అపోహను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ జ్ఞానం ద్వారా ఆర్థిక విలువను సృష్టించడంలో పేటెంట్ చట్టాలు, ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత ఆయన వివరించారు. విద్యార్థులు సైన్స్ విద్యను ఆర్థికంగా అర్థవంతంగా మార్చాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం, ఇందులో పాల్గొంటున్న వారిలో ఉత్సుకతను రేకెత్తించేందుకు, శాస్త్రీయ ఆవిష్కరణలో ముడిపడి ఉన్న ఆచరణాత్మక సమస్యలు, పారిశ్రామిక అనువర్తనాలు, ఆర్థిక విలువను ప్రదర్శిస్తూ, 'విద్యుదయస్కాంతత్వం: కొన్ని నిజ జీవిత అనువర్తనాలు' అనే అంశంపై ఆయన తొలి సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో అందుబాటులో ఉన్న విద్య, పరిశోధనా సౌకర్యాలను డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా పరిచయం చేశారు. ముఖ్యంగా, అంతర్విభాగ పరిశోధనకు కేంద్రంగా పనిచేసే మల్టీడిసిప్లినరీ యూనిట్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ (ఎం యు ఆర్ టి ఐ) ల్యాబ్స్ ను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గీతం హైదరాబాదు ప్రాంగణంలోని అధునాతన ప్రయోగశాలలను సందర్శించాలని ఈ శిక్షణలో పాల్గొంటున్న వారందరినీ ఆయన ఆహ్వానించారు. ఐఐటీ మద్రాసు భౌతికశాస్త్ర విభాగం నుంచి పదవీ విరమణ చేసిన ఆచార్య నటరాజన్, గీతం విశిష్ట ఆచా ర్యుడు, సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ జి.రవికుమార్ తన అనుభవాన్ని పంచుకున్నారు. మంగళవారం (రెండవ రోజున) ఐఐఎస్సీ బెంగళూరు భౌతికశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య విభోర్ సింగ్, భాభా అణు పరిశోధనా సంస్థ (బార్క్) పూర్వ శాస్త్రవేత్త జి.ఏ.రామారావు ఉపన్యసించనున్నారు. మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు.

# రైతులకు జీలుగులు పంపిణీ చేస్తున్న నాచేపల్లి సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ

**సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోండి**



**నేలకొండపల్లి,జూన్1 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల పరిధిలోని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంఅందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నందు రైతులకు అవసరమైన పచ్చి రొట్ట (జీలుగులు ) విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పచ్చిరొట్ట విత్తనాలు వెదజల్లుకుని భూసారని పెంచుకోవాలని, తద్వారా పంట దిగుబడును పెంచుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నాచేపల్లి సొసైటీవైస్ చైర్మన్ రేగళ్ల రవి, డైరెక్టర్లు మందడి వెంకట రామారావు, పొన్నం శివరాజు, సిరికొండ బ్రహ్మం, గంటా జగన్, మందడి భుజంగరావు, నల్లాని మల్లికార్జున్, తుమ్మలపల్లి వెంకటనారాయణ.సీఈవో కె.వి రత్నం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ RITI, ATC ప్రవేశాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో



**ములుగు జిల్లా (ఏటూరునాగారం మండలం)జూన్01(మీడియా టుడే)**
గిరిజన ప్రాంత యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందించి, ఉపాధి మార్గాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఐటిడిఎ ఎటూరునాగారం ప్రాజెక్టు అధికారి (ఎూ) శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ రూరల్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (=xx×) మరియు అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ సెంటర్ (ఎూజ) ప్రవేశాల అవగాహన పోస్టర్లను ఆయన అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ.. గిరిజన యువతకు సాంకేతిక విద్య ఎంతో దోహదపడుతుందని, =xx× మరియు ఎూజ సంస్థల్లో అందుబాటులో ఉన్న వివిధ వృత్తి విద్యా కోర్సులు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలను స్థానిక యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక మార్కెట్ అవసరాలకు తగ్గట్లుగా ఇక్కడ శిక్షణ ఉంటుందని, దీని ద్వారా మెరుగైన ఉపాధి, స్థిరమైన కెరీర్ అవకాశాలను సులభంగా పొందవచ్చని ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రవేశాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ =xx× ఎటూరునాగారం ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. జగన్మోహన్ రెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీ బి. యాదగిరి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీ వి. మువీన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీ బి. విక్రమ్ మరియు ఐటిడిఎ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 1:**
గరిడేపల్లి మండలంఎనిమిది ఉన్నత పాఠశాలలకు , తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకముల పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ప్రారంభించారు,ఇట్టి కార్యక్రమములో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ , వెలిదండ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కల్మల్ చెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. కనకయ్య. వీరబాబు , ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జె సాయిల్ , సిఆర్పిలు రామకృష్ణ గౌడ్ , ఉమా, రాములు గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, ఎం ఆర్ సి సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఆహ్వానం

**నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు**



**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడలు గోవిందరావు చెప్పారు. ఈ కార్యక్రమానికి నెలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసి మెంబర్లు.వివిధ అనుబంధ సంఘాల ఛైర్మన్ లు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావాలని గోవిందరావు పిలుపునిచ్చారు.

# నూతన పార్కుల ఏర్పాటుతో ఆరోగ్యం - ఆహ్లాదం

## పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 1 :** అమీన్ పూర్ , పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల అయ్యాయని.. ప్రతి పార్కుని ప్రజల కోసం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు 2 కాలనీలలో ఒక కోటి 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి దోహదపడుతుందని తెలిపారు. పార్కులు పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషన్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డి ఈ కృష్ణవేణి, యు బి డి మేనేజర్ విక్రమ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలి

## -మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :** తెలంగాణ అస్థిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారు.తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నాం.కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లి కి ఒడ్డాణం చేస్తారని సామెత ఉంది . కంట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తాడా ? నేడుతెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దీనిని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకలా పండగల జరుపుకుంటాం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి విడిపోయిన రాష్ట్రంగా మాకు ప్రేమ ఉంటది.భారతీయులుగా ఇతర రాష్ట్రాలను గౌరవించాలి అవమాన పరుచుకోవద్దు,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనుకుంటే ఎవరైనా పాల్గొనచ్చు.ఆంధ్రపదేశ్ ఉప ముఖ్యమంత్రి గా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవ నిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్దంగా లేరు.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినను అన్న వెధవ వచ్చి. ఇక్కడ తెలంగాణ పట్ల మొసలి కన్నీరు కారిస్తే ఒప్పుకోము వాస్తవంగా పవన్ కళ్యాణ్ సినిమా నటుడు.తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ



వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయికారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన స్టార్ట్ చేశారు. 2014 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పోటీ చేస్తున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఇక్కడికి వచ్చారు తొడకలు తీస్తాం అని చెప్పాం. తెలంగాణ కళ్ళ దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోయాయనీ చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ రక్తం ఉన్న ఏ బిడ్డ ఆయన సభకు పోరు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవసినిమాల్లో దేశభక్తిక చూపించడం కాదు నిజ జీవితంలో దేశభక్తి చూయించు పవన్ కళ్యాణ్. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు కేవలం జై జైలు కొట్టించుకొని పస్తులు ఉంచడం తగదు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - 291 దరఖాస్తులు స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి 291 దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి.

**డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమామే నా ప్రదాన ద్వేయాం

- ప్రతి రైతుకు అండాగా ఊంటా అని బరోసా! - రైతులను మోసము చెస్తే ఉపేక్షించాము
- ప్రతి వారం రైతు దర్బార్ నిర్వాహిచెందుకు సన్నహాలు
- ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్01** ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ అధినం లో ఉన్న ప్రతి రైతుకు తను అండాగా ఉంటాను అని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి బరోసా ఈ చ్చారు.తాజాగా ఆదిలాబాద్ మార్కెట్ కమిట్ చైర్మన్ గా అయానా బాద్యతలు చేపట్టారు. అతి తక్కువ సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రత్యేక ముద్ర వేసుకొని జిల్లా రాజకీయాల్లో అందరి చూపును అకట్టు కున్నారు.ఈ సందర్బంగా మీడియాటుడేతో అయాన మట్లడుతు రైతు సంక్షేమామే నా ప్రదాన ద్వేయాం అన్నారు.రైతులను మోసము చెస్తే ఉపేక్షించాము అని హెచ్చరించారు.ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పరిదిలో ఉన్న ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వ అద్వర్యంలో న్యాయం చేస్తామన్నారు.రైతులు వర్షకాలం ప్రారంభం అవుతున్న సందర్బంగా నన్యమైనా వితానాలు,ఎరువులు సరాఫరా జరిగిల చుస్థామన్నరు. అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తా అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనాకు కల్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ భద్యతలు పుర్తిగా రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా అని హామీ వెల్లడించారు. త్వరలో మార్కెట్ కార్యాలయంలో రైతు సమస్యల పరిష్కరానికి ప్రతి సోమవారం రైతు దర్బార్ నిర్వాహిచెందుకు సన్నహాలు చేస్తున్నట్లు తేలిపారు. చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పనితీరు పై రైతులు హర్షం వ్యక్తం చెస్తున్నారు.

# మాతృమూర్తి పాగి మార్తమ్మ గారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది

**ఖమ్మం:** చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన లిపాగి వెంకన్న మాతృమూర్తి పాగి మార్తమ్మ గారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా లిఖఔజీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రా రవి, లిలితెలంగాణ శ్రీను, లిలితెలంగాణ సంస్కృతి సారథులు కళాకారులు బాలు కంపల్లి, లిలిబొమ్మరి ముత్యం, లిలిబండ వెంకన్న, స్నేహ



గిరిజ గారు, అలాగే మీడియా మిత్రులు సంపత్ (99ఎ)లి, జఎ చారి తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.లిపాగి మార్తమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఘన నివాళులు అర్పించారు.

# ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి. జ్యోతి




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :** ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా జి.జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై గణేష్ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జ్యోతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# షాద్ నగర్ ఎంవిఐ అధికారి వాసు బదిలీ

## షాద్ నగర్ నూతన ఎంవిఐ అధికారిగా సి. స్వప్న

**మిడియాటూడే షాద్ నగర్ జూన్ 01**




షాద్ నగర్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు సంగారెడ్డి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నల్గొండ నుండి షాద్ నగర్ నూతన ఎంవిఐ అధికారిగా సి. స్వప్న నియమితులయ్యారు.ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు సంవత్సరాలు ఇక్కడ పనిచేసి మన్ననలు పొందారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు భాగంగా ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారు. ఇక్కడ పని చేసిన రెండేళ్లలో ఆయన అన్ని వర్గాల నుండి విధి నిర్వహణలో ప్రశంసలు పొందారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఆయన ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. ఇక నల్గొండ నుండి స్వప్న ఆయన స్థానంలో వస్తున్నారు. ఆమె ఇది వరకు గద్వాల డివిజన్ లో సేవలు అందించారు..

# ' వేముల" జన్మదిన వేడుకలకు "కవ్వంపల్లి" హాజరు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం జన్మదిన వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ సెల్ సలహాదారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేముల వీరేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సేవలో వేముల వీరేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.వేముల వీరేశం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫరూక్ నగర్ ఎంపీడీవోగా శ్రీకాంత్

## చేవెళ్ల ఎంపీడీవోగా బదిలీపై బన్సీలాల్

**మీడియాటూడే షాద్ నగర్ జూన్01**



ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలానికి కొత్తగా కె శ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమితులయ్యారు. ఈయన తలకొండపల్లి మండలం నుండి బదిలీపై వచ్చారు. సోమవారం శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి సన్మానం చేసి పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికారు. అదేవిధంగా ఇంతకుముందు మండల పరిషత్ ఫరూక్ నగర్ లో పనిచేసిన ఎం. బన్సీలాల్ ఎంపీడీవో చేవెళ్ళకు బదిలీపై వెళ్లడం జరిగింది. రెండు సంవత్సరాల పాటు ఎంపీడీవోగా బన్సీలాల్ సేవలు అందించారు..

# కాలుష్యానికి చెక్: పంట అవశేషాల దహన నివారణకు పీర్లపల్లి శ్రీకారం

**జగదేవ్ పూర్ : జూన్ 01 ( మీడియా టూడే)**



జగదేవ్ పూర్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీ ఓంప్రకాశ్ అధ్యక్షతన పీర్లపల్లిలో జరిగిన గ్రామ సభలో "ఖేతి బచావో అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొలాల్లో పంట అవశేషాలను కాల్చడాన్ని పూర్తిగా నివారించాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు.సభలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ.. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడమే కాకుండా, నేల సారవంతం తగ్గి సూక్ష్మజీవులు నశిస్తాయని హెచ్చరించారు. వ్యర్థాలను తగులబెట్టకుండా సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. అలాగే మార్కెట్లో మంచి ధర, ఎగుమతి అవకాశాలు ఉన్న సన్న రకాల వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

## జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### ధ్వంసం అయిన ఇంటి పై కప్పును పరిశీలిస్తున్న అరవిందరెడ్డి

**మీడియా టుడేగరిడేపల్లి జూన్ 1 :**



మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన కోల రాములు ఇంటి పైకప్పు పూర్తిగా దెబ్బతిని కూలిపోయే దశలో ఉండి, వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి, గ్రామ ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి. ఇంటికి సరిపడా రేకులను అందించి. ఇంటి పై కప్పును పునర్నిర్మాణం చేసి సుమారు 15 వేల రూపాయల ఖర్చుతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ. నిరుపేదలు ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడమే జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ గ్రామంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఫౌండేషన్ సేవలను పలువురు స్థానికులు అభినందించారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు బేష్

**నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు**

**ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 1**



మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, నిర్వహించారు. మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్సై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.

## పేదల సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, జూన్ 01 (మీడియా టుడే)–:**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసిందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా కోదాడ నియోజకవర్గంలోని గుడిబండ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను సోమవారం సర్పంచ్ మందుల నాగయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్ల నరసింహారెడ్డి, సీఎం శ్రీను, మాదాసి నాగరాజు, నర్సిరెడ్డి, వంశీ, కుక్కడపు సైదులు, సోమపంగు శ్రీను, గామయ్య, ఇస్సాకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం గ్రామ సమస్యలపై ITDA పిఓకు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 01( మీడియా టుడే)**




ఏటూరునాగారంమండలంలోని వివిధ గ్రామాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటీడీఏ (ITDA) ప్రాజెక్ట్ అధికారి (పిఓ) గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో నాయకులు అధికారులను కలిశారు. ప్రధాన డిమాండ్లురోడ్ల నిర్మాణం గ్రామాల నుండి గ్రామ పొలిమేరల వరకు, పొలాల వరకు, మరియు స్మశాన వాటికల వరకు వెళ్లే మార్గాల్లో కొత్తగా మెటల్ మరియు సీసీ (జ.జ) రోడ్లను నిర్మించాలి. రైతుల ఇబ్బందులు వర్షాకాలంలో రైతులు పొలాలకు ఎరువులు తీసుకెళ్లడానికి, పండించిన పంటను తిరిగి ఇంటికి తెచ్చుకోవడానికి సరైన రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సౌకర్యం: కిలోమీటర్ల దూరం బరువులు మోస్తూ రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి వెంటనే రోడ్డు పనులను మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మండల నాయకులు పాల్తియా మోహన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు, రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

# విద్యా వ్యవస్థలో లోపాల సవరణే లక్ష్యం: చిన్నారి విద్యాపీఠ్



**కోదాడ, జూన్ 01 (మీడియా టుడే)–:**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలావిద్యాసంస్థలు కృషి చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. సోమవారంకోదాడలోని చిన్నారి విద్యాపీఠ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడమే లక్ష్యంగా చిన్నారి విద్యాపీఠాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు జానకిరామయ్య, కరస్పాండెంట్ హర్షిత్ వర్మ తెలిపార ు. ప్రారంభ దశలో 200 మంది విద్యార్థులతో పాఠశాలనుప్రారంభిస్తున్నామని, ఆంగ్ల భాషా ప్రావీణ్యం పెంపొందించేందుకు మణిపూర్, అస్సాం రాష్ట్రాల నుంచి 50 శాతం మంది ఉపాధ్యాయులను నియమించినట్లు వెల్లడించారు. హాస్టల్‌లో చేరే ప్రతి విద్యార్థికి అవసరమైన వ్యక్తిగత వస్తువులను స్కూల్ ఫీజులోనే అందించనున్నట్లు తెలిపారు. ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన ఆటస్థలం, పార్కింగ్, పూర్తి స్థాయి వెంటిలేషన్‌తో పాఠశాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పోషకాహారాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. సంప్రదాయ 45 నిమిషాల పీరియడ్‌కు బదులుగా గంటన్నర తరగతి సమయాన్ని కేటాయించి విద్యార్థుల భాగస్వామ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు హర్షిత్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, చిలుకూరు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వివిధ విద్యాసంస్థల చైర్మన్లు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలలో పుష్కర స్నానమాచరించి

# శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు

**రాష్ట్ర మైనింగ్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్**

**పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు - గడ్డం వంశీకృష్ణ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్1:**

సరస్వతి అంత్య పుష్కరాల చివరిరోజుల్లోభాగంగాసోమవారం రాష్ట్రమైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఎంపి గడ్డం వంశీకృష్ణ తో కలిసి గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ పవిత్ర స్థలంలో ప్రజలందరు పుష్కర స్నానాలు ఆచరించారని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవుని ఆశీర్వాదం అందరికీ లభించాలని ప్రార్థించారు.రాష్ట్ర ప్రభుత్వం గోదావరిపుష్కరాలను వచ్చే సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సంకల్పించిందని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ. 1000 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు .గోదావరి పరివాహక జిల్లాలలో విస్తృతంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, గోదావరి ప్రవహిస్తున్న జిల్లాల్లో కూడా పుష్కరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. దేవాలయం అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారని తెలిపారు. అలాగే బాసర దేవాలయ అభివృద్ధికి 170 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు .భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి సారించామని,గోదావరిపుష్కరాల ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.మొదటి విడత నిధులు ఇప్పటికే విడుదల చేసినట్లు వెల్లడించారు. లిపెద్దపల్లిఎంపీ గడ్డం వంశీకృష్ణ " మాట్లాడుతూ, గోదావరి--ప్రాణహిత-- అంతర్వాహిని సరస్వతి త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఎంతో పవిత్రమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు దేవుని ఆశీస్సులు అందరికీ లభించాలని కోరారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సరస్వతి అమ్మమాతా, శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని కోరుతూ, పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామినిదర్శించుకున్నారు .దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, అర్చకులు మంత్రికి,ఎంపీకి అమ్మవారి జ్ఞాపిక,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు

**కోదాడ, జూన్ 01 (మీడియా టుడే)–:**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది సోమవారం కోదాడ పట్టణ కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్ తెలిపినారు. పట్టణంలో గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో కోదాడ పట్టణ కేంద్రంలో బస్టాండ్, హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, మద్యం దుకాణాలు,బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించడం జరిగినది అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని




పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని అన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజే యాలని కోరారు. యువత పౌరులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని గంజాయి యువతను పట్టిపీడిస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఐ తెలిపారు. గంజాయి రహిత కోదాడ పట్టణంగా నిర్మించడంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని కోరారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 1**

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యకర్తలు మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు నుండి అధిక సంఖ్యలో ఆటో ర్యాలీ నిర్వహించి అనంతరం పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంచార్జ్ పీ. చంద్రశేఖర్ , మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్ , జెండా పండుగ నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ గౌడ్ , నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గణేష్ , టౌన్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కేవల్ నందకిషోర్ , స్టూడెంట్





వింగ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జునేద్ , పిల్లికోటల రమేష్ తదితర జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బట్టి అజయ్ మాట్లాడుతూ కవిత పెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్ర మంతట విస్తరిస్తుందని అలాగే ఈ విధంగా మెదక్ పట్టణంలో ఈరోజు నిర్వహించిన ఏదో ఒక రోజు మా కార్యకర్తలు అందరూ ఏ విధంగా అయితే ఒక విత్తనం భూమిలో నుండి పైకి వచ్చి ఎన్నో ఫలాలను ఇస్తుందో అలాగే ఇక్కడ ఉన్న కార్యకర్తలు ఒక్కొక్కరిగా అతిపెద్ద సైన్యంగా మారి వచ్చే ఎన్నికల్లో కవితమ్మను తెలంగాణ ముఖ్యమంత్రిని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్

**జగదేవ్ పూర్ : జూన్ 01, (మీడియా టూడే)**

జగదేవపూర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో మందికి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ గణేష్, మహిళా మండల అధ్యక్షురాలు కవితా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల పై సమీక్ష




**మీ జిల్లా మీడియా టుడే జూన్ 1**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 12వ తేదీ వరకు నిర్వహిం చనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జో.జి తో కలిసి కార్యక్రమాల నిర్వహణ, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపు చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా మొక్కల నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు, విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రకృతి సంరక్షణపై చర్చా వేదికలు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ సంబంధించిన గోడ పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్స్ , వ్యవసాయ, వైద్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం సరిహద్దు ప్రాంత అభివృద్ధికి కృషి

### మెదక్ ఎం పి రఘునందన్ రావు



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 1 :** రామచంద్రాపురం డివిజన్, చందా నగర్ డివిజన్ సరిహద్దు ప్రాంతాల పూజ చేస్తున్నామని మెదక్ ఎం పి రఘునందన్ రావు అన్నారు. అలాగే అమీన్ పూర్ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం జీహెచ్ఎంసీ కమిషనర్ తో కలసి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి , రామచంద్రాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్ నర్సింగ్ గౌడ్, స్థానిక నాయకులుతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించారు. ఆ కృషి ఫలితంగా జీహెచ్ఎంసీ ద్వారా సుమారు రూ.40 కోట్ల వ్యయంతో ఎన్.హెచ్- 65 నుండి అమీన్‌పూర్ రోడ్డును (లింగంపల్లి నాల మీదిగా) అనుసంధానించే కీలక కనెక్టింగ్ రోడ్డు మంజూరైంది. సోమవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గోదావరి అంజి రెడ్డి , అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, జిల్లా బిజెపి నాయకులు ఎడ్ల రమేష్ , రవి కుమార్ , మహిపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి , రాంబాబు, రాజేందర్, రామచంద్రాపురం, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి ప్రాంతాల నాయకులతో కలిసి రామచంద్రాపురం డివిజన్ సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను రామచంద్రాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్ పరిశీలించారు. ఈ ప్రాజెక్ట పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని వారు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్1:**
సోమవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడంలో కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఈ పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం

### మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం

### జిల్లా కలెక్టర్ బోర్గడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూన్01( మీడియా టుడే)**
ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ప్రకృతిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ బోర్గడే హేమంత్ సహదేవరావు అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్గడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావ రణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో చివరి రోజున సరస్వతి అంత్య పుష్కరాలలో పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

### ఎస్సీ ఎస్టీ సంక్షేమ మత్స్య శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జోన్ 1:**
కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా సోమవారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘంబట్ల దినేష్ సరస్వతి అంత్యపుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. సరస్వతి నది తీరంలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం మంత్రి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ ఈఓ మహేష్ మరియు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు.తదుపరి శుభాంద అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాలను బాసర నుండి భద్రాచలం వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల ముఖ్యమంత్రికి,మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతోఆయురారోగ్యాలతో ఉండాలని సరస్వతి అమ్మవారిని, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆశలు నెరవేరేనా

### ఎన్నికల హామీల అమలుపై రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ ఎదురుచూపులు

### రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాల పెంపు... సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వర్తిస్తుందా




**మణుగూరు,జూన్ 01( మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల్లో మరోసారి ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల విస్తరణపై పలు హామీలు ఇచ్చిన నేపథ్యంలో వాటి అమలుపై కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై కూడా కార్మికుల్లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న వేతనాలు కేంద్ర కార్మిక శాఖ జారీ చేసే కనీస వేతనాల జీవో ఆధారంగా పెరిగాయా? లేక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జోక్యం చేసుకుని పెంచిందా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. వేతనాల పెంపులో యాజమాన్యం, కార్మిక సంఘాలు, ప్రభుత్వాల పాత్ర ఏమిటన్న దానిపై అధికారిక ప్రకటన రావాలని అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రచార సమయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు తీసుకున్న చర్యలపై కార్మిక వర్గాలు దృష్టి సారించాయి. ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాల విస్తరణ, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ కోసం ఎదురుచూస్తున్నాయి.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కోసం ఏవైనా కీలక ప్రకటనలు చేస్తుందా? ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇస్తుందా? అనే చర్చ ప్రస్తుతం కార్మిక వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో నోటిఫికేషన్ లేకుండా జరిపిన ఉద్యోగ నియామకాల పై విచారణ జరపాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు జూవీ ధర్నా




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 1**
మెదక్ జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖలో 2026 సంవత్సరంలో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా జరిపిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల పై సమగ్ర విచారణ జరపాలనీ సి.పి. ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఆడవయ్య డిమాండ్ చేసారు.సోమవారం నాడు జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా ను ఉద్దేశించి ఆడివయ్య మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ లేకుండానే కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ నియామకాలు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. మెదక్ పట్టణం డబుల్ బెడ్ రూమ్స్ పరిధిలోని బస్తీ దవాఖానలో,జిల్లా జనరల్ ఆసుపత్రి పరిధిలోని డయాలసిస్ సెంటర్ లో, ల్యాబ్ టెక్నీషియన్స్ ఇతర అనేక విభాగాల్లో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా నే నియామకాలు చేశారని విమర్శించారు. ఈ అక్రమ నియామకాల్లో జిల్లా స్తాయి అధికారుల బందు గణం ఉన్నట్లు ప్రచారం ఉందని అన్నారు. ఈ అక్రమ నియామకాల వల్ల ప్రజా దానం దుర్వినియోగం కావడమే కాకుండా, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు.జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ఈ అక్రమ నియామకాల పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ధర్నా అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మంచు నగేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఎం మెదక్ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం, కె.మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.పద్మ, పార్టీ కార్యకర్తలు, లచ్చా గౌడ్, దుర్గా,కవిత,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్1:** సోమవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడంలో కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఈ పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### అమరుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- మాజీ ఎంపీ నామ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నామ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లుకు అనుకూలంగా తొలి ఓటు వేసిన విషయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన ఆ చారిత్రక ఘట్టంలో భాగస్వామి కావడం తన అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యా వ్యవస్థ విస్తరణ, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం సాగిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం, అమరవీరుల స్థూపం వంటి నిర్మాణాల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కేసీఆర్ కృషి చేశారని నామ పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ప్రకటించిన 420 హామీలు, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో విఫలమైందని నామ విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కరెంట్ కోతలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాల కల్పన, బీసీ సంక్షేమం వంటి అంశాల్లో ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దిశా నిర్దేశం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ, కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటి చెబుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పల్లెలో, పట్టణాల్లో ఘనంగా నిర్వహించాలని నామ కోరారు.

## ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భరోసా

### 1.60 లక్షల ఆర్థిక సాయం అందజేత



**జగిత్యాల మీడియా టుడే జూన్ 1** జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ వీరబత్తిని శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భరోసా కల్పించింది. పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన 'కుటుంబ భరోసా' పథకం కింద సేకరించిన 1,60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర, జిల్లా పట్టణ నాయకుల సమక్షంలో ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, విపత్కర పరిస్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలు రోడ్డున పడకూడదనే ఉద్దేశంతోనే ఈ 'కుటుంబ భరోసా' పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబానికి అందించిన ఈ సాయం ఈ పథకం కింద 173వ విడత అని వారు పేర్కొన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తోటి కళాకారుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని, అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ ఈ పథకంలో చేరి దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంఘీభావంగా ఉంటూ ఒకరికొకరు తోడుగా నిలిచినప్పుడే వృత్తికి, వృత్తి కళాకారులకు గౌరవం దక్కుతుందని నాయకులు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

# కీసర పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి సుమతి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర జూన్ 01** మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి సోమవారం కీసర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభాగాల నిర్వహణ, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం క్రైమ్ విభాగం సిబ్బందితో, రిసెప్షన్ మరియు ఇతర విభాగల సిబ్బందితో మాట్లాడి వారి విధులపై అవగాహనను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన సీపీ, అక్కడి పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాల ఇన్‌చార్జిలు, స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై విధుల నిర్వహణలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని ఆదేశించారు. సాంకేతిక యాప్‌ల వినియోగం, ఎన్ పి డి ఎస్ కేసుల దర్యాప్తు, మీ సురక్ష అప్లికేషన్‌లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సురక్షితమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కానీ పోలీస్ స్టేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించడంలో పోలీస్ ఉన్నతాధికారులు విప్పలవడం గల కారణాలను విశ్లేషిస్తే బాగుంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, యస్ ఐ లు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలి

### ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే జూన్1** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ప్రజలు ఇండ్లలో పండ్ల మొక్కలు నాటేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్లు తగ్గిపోవడం వల్లవాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని, ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణంలో వేడి పెరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలు మరియు పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రాజాబాబు, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోలేటిలో 'అమ్మ మాట అంగన్వాడి బాట'

### రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్01( మీడియా టుడే ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-4లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు 'అమ్మ మాట -- అంగన్వాడి బాట' కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలు పునఃప్రారంభమైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేసి, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి వేతనాల పెంపు దిశగా కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను ప్లే స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇక జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మందికి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీ హరిత మేడం గారు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో, అంగన్వాడి టీచర్స్ తో మాట్లాడారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్వేత శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి శ్యాం నాయక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాంబ్లే అనిల్, మార్కెట్ కమిటీ ఇరుకుల్ల మంగ, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం నుంచి నేరుగా మియాపూర్ కి ఆర్టీసీ బస్సు సౌకరం కల్పించాలని మియాపూర్ వన్ డిపో మేనేజర్ వినతి

### వినతి పత్రం సమర్పించిన ఇంద్రేశం మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలాపురం నాగరాజు ముదిరాజ్



**ఇంద్రేశం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 1 :**
ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, బస్ స్టాప్ కల్పించాలని మియాపూర్ డిపో మేనేజర్ సుధాకు ఇంద్రేశం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐలాపురం నాగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం బండ, వీకర్ సెక్షన్ కాలనీ, బచ్చుగూడ ప్రాంతాల నుండి నిత్యం వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు వివిధ పనుల నిమిత్తం మియాపూర్, పటాన్‌చెరు, ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారని అన్నారు. ఈ ప్రాంతాలకు నేరుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆటోలపై ఆధారపడటం వల్ల ఆర్థికంగా భారం కావడమే కాకుండా, సమయం కూడా వృధా అవుతుందని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఈ ప్రాంతాల మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరారు. అలాగే బస్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. మియాపూర్ వన్ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. వినితిపత్రం ఇచ్చిన వారిలో ఇంద్రేశం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి భరోసా

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- 38 మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**



**చేవెళ్ల, జూన్ 01 (మీడియా టుడే):**
పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కళ్యాణలక్ష్మి పథకం కీలక పాత్ర పోషిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డ చిరునవ్వే కళ్యాణలక్ష్మి పథకం విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విడతలో 38 మంది లబ్ధిదారులకు రూ.38,00,618 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మల్లంపెల్లి వైన్స్ లో గుట్టురట్టయిన 'లేబుల్' మార్పిడి దందా.. మందుబాబుల ప్రాణాలతో చెలగాటం!

**జేడీ ?మల్లంపెల్లి, జూన్ 01:(మీడియా టుడే ):**




మల్లంపెల్లి మండల కేంద్రంలోని వైన్ షాపులో నకిలీ మద్యం దందా సరికొత్త రూపంలో బయటపడింది. కింగ్‌ఫిషర్ బీర్ కొన్న కస్టమర్లకు బాటిల్ వెనుక ఉన్న అసలు రంగు చూసి మైండ్ బ్లాంక్ అయింది. సీసాపై ధగధగలాడే కింగ్‌ఫిషర్ స్ట్రాంగ్ లేబుల్ ఉన్నప్పటికీ, కింద గాజుపై మాత్రం 'ఫోస్టర్స్' అని కంపెనీ పేరు చెక్కి ఉంది.?పాత ఖాళీ బాటిళ్లలో ఏవో లోకల్ కెమికల్స్ నింపి, చేత్తో లేబుళ్లు అంటించి ఒరిజినల్ రేటుకే విక్రయిస్తూ అమాయక జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బ్రాండ్ చూసి మోసపోవద్దని, బాటిల్ గ్లాస్ మార్కును గమనించాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ జేడీ గారు తక్షణమే స్పందించి, మల్లంపెల్లి మండలంలోని ఈ నకిలీల నెట్‌వర్క్‌పై కొరడా ఝుళిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బదిలీపై వచ్చిన మందమర్రి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మదిర రాజశేఖర్

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 01, 2026:**




వ్యవసాయ శాఖలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా మందమర్రి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ముత్యం తిరుపతి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో చెన్నూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న మదిర రాజశేఖర్ మందమర్రి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ,మందమర్రి తరపున నూతన వ్యవసాయ విస్తరణ అధికారికి స్వాగతం పలికారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవసాయ పథకాల అమలులో సమన్వయంతో పనిచేస్తామని మదిర రాజశేఖర్ తెలిపారు.ముత్యం తిరుపతి సేవలు మరువలేనివని,మందమర్రిలో సేవలందించిన ముత్యం తిరుపతి సేవలను కొనియాడుతూ, ఆయన భవిష్యత్ కార్యాచరణకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ పోటీల్లో మెరిసిన సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులు

### అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 1 :**
నేటి తరం యువతకు స్ఫూర్తిని అందించేలా అంతర్జాతీయ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన అందించి.. భారతదేశ గొప్పతనాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత నెల 23, 24వ తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్ లో భారత దేశం తరపున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు చెందిన 14 మంది క్రీడాకారులు (35 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు) వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 52 పతకాలు సాధించగా..వీటిలో బంగారు పతకాలు 27, వెండి పతకాలు 11, కంచు పతకాలు 4 ఉన్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తమ క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 80, 90 ఏళ్ల వృద్ధాప్యంలోను అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని పతకాలు సాధించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

# డీజే నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### ఎస్ ఐ బి. శ్రీకాంత్ గౌడ్

మీడియా టుడే గరిడేపల్లి జూన్ 1:
గరిడేపల్లి మండలంలోని డీజే యజమానుల, నిర్వాహకులకు గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్ ఐ బి. శ్రీకాంత్ గౌడ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రాబోయే పండుగలు, వివాహాలు, శుభకార్యాల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా ముందస్తు చర్యల్లో భాగంగా డీజే యజమానులను బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ, డీజే నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందకుండా డీజే కార్యక్రమాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని తెలిపారు. అలాగే అనుమతులు పొందిన సందర్భాల్లో కూడా నిర్ణయించిన శబ్ద పరిమితులను మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అధిక శబ్దం కారణంగా వృద్ధులు, చిన్నారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, ప్రజల ఆరోగ్యం ప్రశాంతతకు



భంగం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహించడం, అధిక సౌండ్ సిస్టమ్‌లను వినియోగించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అనుమతులు లేకుండా డీజేలు నిర్వహించినా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ స్పష్టం చేశారు. అవసరమైతే డీజే సౌండ్ బాక్స్‌లు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు.ప్రజలు, డీజే నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ కోరారు.

# బిఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్



**మందమర్రి / మీడియా టుడే జోన్ 01, 2026:**
తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా మందమర్రి పట్టణ టిఆర్ఎస్ బిఆర్ఎస్వి బి ఆర్ ఎస్ వై విద్యార్థి సంఘాల నాయకులను మందమర్రి పట్టణ పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేశారని విద్యార్థి నాయకులు వంట పద్దారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడంలో ఉన్న శ్రద్ధ, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ,420 హామీల డిక్లరేషన్ లపై పెట్టు! ఇచ్చిన హామీలు అములు చేయక వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులతో రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి వివాక్షాలపై కక్ష సాధింపులు పోలీస్ వ్యవస్థను రాజకీయ అవసరాలకు వాడుకోవడం ఆపండి ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని ధ్వజమెత్తారు. న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అణిచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ సమస్యతో వేలాదిమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై , నాయకుల పై జరుగుతున్న అణిచివేత చర్యలను తక్షణమే నిలిపివేయాలని, విద్యార్థుల సమస్యలను పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు తమ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని, విద్యార్థి హక్కుల కోసం పోరాటం ఎప్పటికీ ఆగదని హెచ్చరించారు. అరెస్ట్ ఆయన మందమర్రి మండలం, పట్టణం బిఆర్ఎస్ నాయకులు, ఏల్పుల రవీందర్, లౌడం రాజు కుమార్, ఎండి ఫిరోజ్, సది, తోట సురేందర్, దాసరి నవీన్, సీపెల్లి సాగర్, మాసు వెంకటేష్, అందే శ్రీకాంత్,ఎండి పాషా ఉన్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 1, 2026:**
రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వహకులు సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ ఆర్ ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహసిల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల కేటాయించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా



పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వేముల లక్ష్మీ ప్రసాద్


**మంథని, జూన్ 01 (మీడియా టుడే):**



మంథని సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వేముల లక్ష్మి ప్రసాద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా అదనపు సెషన్స్ జిల్లా కోర్టు, ఆరవ అదనపు సెషన్స్ కోర్టు, ఏ సి బీ కోర్టు కరీంనగర్ లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పని చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా మంథని కోర్టు కి బదిలీపై వచ్చారు. కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగావేముల లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లది కీలకపాత్రని,పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వ యంతో పని చేసి నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-జూన్ 1:**



రాయికల్ మండలం రామాజీపేట శ్రీకృష్ణ యాదవ సంఘాలకు ఇద్దరు చొప్పున నలుగురు పెద్దమనుషులను సోమవారం ఎన్నుకున్నారు. పెద్ద సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా నేతుల తిరుపతి యాదవ్, సంఘ సాయిలు యాదవ్ లను... మరొక సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా వాసరి రవి యాదవ్, మ్యాకల రాజారెడ్డి యాదవ్ లను ఎన్నుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ఆదాయవ్య యాలను సరిచూసుకుని, చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం రెండు సంఘాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, పటిష్ఠతకు, యాదవుల ఐక్యత కు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుర్రు మల్లారెడ్డి యాదవ్, గొనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, ఎట్టెం గంగారెడ్డి యాదవ్, సంఘ రాజన్న యాదవ్, వీరవేని మహేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, మ్యాకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్01**



జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు .సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 85 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం నివారించేందుకు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతం తయారీకి సిమెంట్ కుండీలు నిర్మించాలని ఆదనపు కలెక్టర్ కి వినతి

**నడిగూడెం, జూన్ 01(మీడియా టుడే)-:**



ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకొచ్చి, చేస్తున్న రైతులకు జీవామృతం ద్రావణం తయారీకి రైతుల పొలాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ కుండీలు ఏర్పాటు చేయాలని నడిగూడెం కు చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ బి హరిసింగ్ కు వినతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో ముఖ్యమైన ద్రావణం జీవామృతం అన్నారు. భూసారం పెంచడంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. పంట దశలో ఈ జీవామృతం 5-6 సార్లు నేలకు పట్టిస్తే భూసారం పెరుగుతుందన్నారు. రైతుల పొలాల్లో సిమెంట్ కుండీలు ఉంటే కాషాయాలు, ఇంకా పలు రకాల ద్రావణాల తయారీకి సులువుగా ఉంటుందన్నారు.

# జిపిఎఫ్ బకాయిలను విడుదల చేయండి

**హెల్త్ స్కీం విధి విధానాలు ప్రకటించండి - పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పరిశ పుల్లయ్య**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్ జిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిపిఎఫ్ విషయంలో అసంబద్ధ, అవాస్తవ ప్రకటనలను చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎస్ జిపిఏటి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ జిపిఏటి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పరిశ పుల్లయ్య-మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం జిపిఎఫ్ బకాయిలను చెల్లించినట్లు ప్రకటించిందని కానీ ఇది పూర్తిగా సత్యదూరమైన ప్రకటన అన్నారు. బకాయిల చెల్లింపు విషయంలో 50 శాతం కూడా వాస్తవం లేదని -ఆయన స్పష్టం చేశారు. 2025 మే ముందు ఉద్యోగ విరమణ చేసిన వారికి కమ్యూటేషన్ బకాయిలు చెల్లించినట్లు ప్రకటించారని కానీ ఇంకా అనేక మంది పెన్షనర్లకు బకాయిలు చెల్లించాల్సి ఉందని పుల్లయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హెల్త్ స్కీంను పెన్షనర్ల సంఘం స్వాగతిస్తుందని కానీ అందుకు సంబంధించిన విధి -విధానాలను వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెల్త్ స్కీంకు సంబంధించి విధి విధానాలను వెంటనే ప్రకటించాలని పెన్షనర్ల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన -విధంగా పెన్షనర్ల జిపిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని 2025 మే నెలకు పూర్వం ఉద్యోగ విరమణ చేసిన వారికి కమ్యూటేషన్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారికి కూడా బకాయిలు చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పెదమాళ్ల సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ప్రసాదరావు, సుధాకర్, సీనియర్ కార్యకర్తలు శివకుమార్, వీరభద్రం,మరళి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# "మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా బాబు జగ్జీవన్ రామ్ భవనం కేటాయించాలి

**ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎమ్మెల్యే**

**ఇప్పుడు మాదిగల ఆత్మగౌరవ భవనానికి కూడా న్యాయం చేయాలి**

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు MRPS వినతి"**

**జగిత్యాల మీడియా టుడే జూన్ 1**



జగిత్యాల జిల్లాలో అతిపెద్ద దళిత సామాజిక వర్గమైన మాదిగలకు ఇప్పటి వరకు ఆత్మగౌరవ సంఘ భవనం లేకపోవడం బాధాకరమని, మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరుతో ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారం దివాకర్ మాదిగ.ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశానికి విశిష్ట సేవలు అందించిన తొలి దళిత ఉప ప్రధాని, కేంద్ర మంత్రి, హరిత విప్లవానికి మార్గదర్శకుడు, రక్షణ మంత్రిగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరును జగిత్యాల జిల్లాలో చిరస్థాయిగా నిలిపేందుకు ఆత్మగౌరవ సంఘ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన 30 సంవత్సరాల పోరాటం చారిత్రాత్మకమని, తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అనుకూలంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఓటు వేయడం పట్ల మాదిగ సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో మాదిగ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధిగా పేరుగాంచిన డా. సంజయ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించి మాదిగ సమాజం గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలాగా మహనీయులు .. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని ఏర్పాటు చేసేలాగా చూస్తానని ఎమ్మార్పీఎస్ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ బొల్లె అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పడిగెల చంద్రయ్య మాదిగ దు మల గంగాధర్ మాదిగమండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ మాదిగ టౌన్ ఎం ఎస్ పి ఇన్చార్జ్ మారంపల్లి శంకర్ మాదిగ అంతర్గాం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ రాజేష్ మాదిగ..మల్లేశం మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

**-టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :**

అణగారిన వర్గాలను ఆదుకోవడమే కాకుండా వారి అభ్యున్నతికి పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ - బేగంపేటలోని ది ప్లాజా హోటల్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన వసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ సెల్ నాయకులు కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, గ్రామాలు, కాలనీలు, బస్తీల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి, సామాజిక న్యాయం సాధనకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎంతో కీలకమైనదని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సెల్ కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.అలాగే సర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్ల పేర్లు అక్రమంగా తొలగింపునకు గురికాకుండా చూడాలని ఆయన కోరారు.శాసించే స్థాయికి ఎస్సీలు ఎదగాలి : డాక్టర్ కవ్వంపల్లి రాజకీయరంగంలో శాసించే స్థాయికి దళితులు ఎదగాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎస్సీలు జనాభాపరంగా అధికంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా ఆధిపత్యాన్ని చెలాయించలేకపోతున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. 12శాతం ఉన్న ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాలను శాసిస్తుండగా, 17.3 శాతం ఉన్న ఎస్సీలు ఎందుకు శాసించే స్థాయిని ప్రదర్శించ లేకపోతున్నామో,ఎందుకు శక్తివంతులం కాలేకపోతున్నామో ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు.జీ హుజూర్ సంస్కృతిని నుంచి బయటపడి శాసించే స్థాయికి ఎస్సీలు ఎదగాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్సీలు మరింత శక్తివంతులుగా ఎదిగి సత్తా చాటాలన్నారు.ఈలోగా గ్రామ గ్రామాన తిరుగుతూ సభ్యత్వాలను ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాలన్నారు. తద్వారా ఎస్సీ విభాగాన్ని, కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చేందుకు దోహదపడాలన్నారు. ఎస్సీల్లో ఐక్యత కొరవడం శాపంగా మారిందని, కష్టాల్లో ఉన్న మనోళ్లను పట్టించుకోకపోవడం, మనవాళ్లుగా వారిని సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ముఖ్యంగా రాజకీయంలో ఎదగకుండా ఎస్సీ మహిళలను అణగదొక్కు తున్నామన్నారు. ఇప్పటికైనా మన వైఖరిలో మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సీలు సామాజి కంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలన్నారు. అన్ని రంగాల్లోనూ మనవారిని ప్రోత్సహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లడం ఎంత ముఖ్యమో, కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఎస్సీ సెల్ కీలక పాత్ర పోషించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంతో పాటు సామాజికంగా వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ విభాగం బలోపేతం, పార్టీ కార్యక్రమాల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి అంశాలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రవేశానికి జూన్ 7 తుది గడువు

**నడిగూడెం ,జూన్01(మీడియా టుడే):-**
2026-27 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీట్లు పొందినవారు చేరేందుకు జూన్ 7 తుది గడువు అని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డిసిఓ సిహెచ్. పద్మ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను ప్రకటించినందున ఎంపికైన విద్యార్థులుప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు కావలసిన ధృవీకరణ పత్రాలతో జూన్ 7 లోపు సీట్లు లభించిన కళాశాలల్లో జాయిన్ కావాలని కోరారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను**

**- అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ..**

**- ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని**

**- ఎస్.హెచ్.ఓలకు సూచనలు..**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో/ జూన్ 1.**
ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ చేస్తూ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01 :**
ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుపుతూ మరియు అడవులు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వరకు అటవీశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ, మరియు అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని, అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణలో అడవులు, వన్యప్రాణుల, ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# పాగిమార్తమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన జిల్లామాలమహానాడునాయకులు

**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**



చింతకాని మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ నివాసి సింగర్ జానపద కళాకారుడు పాగి వెంకన్న మాతృమూర్తి పాగి మార్తమ్మ ఆదివారం రాత్రి మృతి చెందారు. తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకుడు గుంతెటి వీరభద్రయ్య ఆధ్వర్యంలో ఖమ్మం నుండి జిల్లా నాయకులు పాగి మార్తమ్మపార్థివ దేహాన్ని సందర్శించిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పల్లా రాజశేఖర్, ముడుసు జాకబ్ ప్రతాప్, ద రైట్ ఛాయిస్ కోచింగ్ సెంటర్ అధినేత మెండెశీ కిరణ్ కుమార్, గుమ్మడి కనకరాజు, తొగరు భాస్కర్, ప్రముఖ న్యాయవాది మద్రి ప్రకాష్ , అంబటిపూడి పేతురు, కత్రం పుష్పరాజ్,మేకల రవి, పాగ యోనా, జానపద కళాకారులు ప్రముఖ సింగర్ యశ్పాల్, పమ్మి రవి, జానపద సింగర్ జాన్, జానపద కళాకారుల బృందం బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని మార్తమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**రాయికల్-మీడియా టుడే-జూన్ 1:**
రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుందని... రైతులు పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలని పంట దిగుబడి పెంచుకోవాలని సూచించారు. పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, నాయకులు అచ్చుతరావు, ఇర్ఫాన్, మచ్చ శేఖర్, రవీందర్ రెడ్డి, పటేల్ శివ, ఆరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**భూపతిపూర్ లో...**
మండలంలోని భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి జిలుగు విత్తనాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలతో నేల సారవంతం పెరిగి తదుపరి పంటకు పోషకాలు అందుతాయని తెలిపారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పచ్చి రొట్టె పంట విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏఈఓ పద్మావతి, డైరెక్టర్ నేతుల లక్ష్మీనారాయణ, నాయకులు మహేశ్వర్ రావు, సిబ్బంది రాజేష్, రంజిత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై లోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

**- పనుల ఆలస్యంపై మంత్రి తుమ్మల ఆగ్రహం..**

**పినపాక రైతులకు తొలి ప్రాధాన్యంతో సాగునీరు అందించాలని ఆదేశం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 01(మీడియా టుడే):**
మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను జూలై నెలాఖరులోపు పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ నాటికి పూర్తికావాల్సిన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నిర్దేశిత గడువులోపు రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి విప్లవం.**
పినపాక నియోజకవర్గ రైతులే సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తొలుత భూములు అందించారని గుర్తుచేసిన మంత్రి, ప్రాజెక్టు ద్వారా మొదటగా పినపాక రైతులకు సాగునీరు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలంటే మరో రూ.9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే రూ.4 వేల కోట్లు మంజూరైనట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేస్తే వచ్చే ఏడాది నాటికి పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లాలో సుమారు 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 38 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు అందుతుందని చెప్పారు.అదేవిధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, జారిన గట్లు, ఇతర అవరోధాలను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. రానున్న వర్షాకాలానికి ముందే నిర్వహణ పనులు పూర్తి చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్రి సంధ్య, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

**చిలుకూరు :-జూన్ 1(మీడియా టుడే )**



చిలుకూరు మండలంలోని పైలెన్ ప్రాజెక్టులో భాగంగా ఎన్నుకోబడిన ఆర్లగూడెం గ్రామంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కుటుంబంతోపాటు గృహప్రవేశాన్ని చేసినారు ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని శాఖలలో అభివృద్ధి పనులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వారు తెలిపారు ప్రస్తుతం చాలా గ్రామాలకు డబల్ రోడ్డని పూర్తి చేశామని గుర్తు చేశారు ఆర్లగూడెం గ్రామంలో ఇల్లు లేని వారే లక్ష్యంగా పెట్టుకొని పైలాన్ ప్రాజెక్టుగా ఎన్నుకోబడి ప్రతి ఒక్క పేదవాడికి సైతం సొంత ఇంటి కలని నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియపరిచారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అయినా ఆర్లగూడెం సర్పంచ్ మమత, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు కీతా. వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు, నల్లబోతు సత్యనారాయణ ,గన్నా. అశోక్, పాయిలి కోటేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు మీసాల లింగయ్య, షైక్ సొందుమియా, నరసింహారావు, కొండ నరేష్, చిన్ని,అల్లి మంగయ్య తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా**

**ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛని కాపాడుకోవాలని నిరసన,ర్యాలీ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 01(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు రెవ డాక్టర్ ఎం.జాన్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధికారులు జిల్లా ఇంచార్జ్ రెవ. పాస్టర్ పి.నెహెమ్యా జిల్లా అన్ని మండలాల ఫెలోషిప్స్ సేవకులు పెద్దలు అందరు పాల్గొని 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మతం మారినంత మాత్రాన కులం మారదు గనుక సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు కేవలం ఏ కులానికి వర్తించకుండా దళిత క్రైస్తవులకు మాత్రమే వర్తించేదిగా ఉండడం రాజ్యాంగం లో ఆర్టికల్ 25 ప్రకారంగా మత స్వేచ్ఛ ని కాపాడుకోవాలని నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు ఇందులో ముఖ్య అతిదులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా మాట్లడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచరణ జరపాలని, 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలని , దళిత క్రైస్తలకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేసారు రెవ డాక్టర్ బిషప్ ఏజ్ సామ్యూల్ ఏఐసీ ఎఫ్ జాతీయ అధికార ప్రతినిధి వారు పాల్గొని జైనులకు , సిక్కులకు




సవరించిన విధంగానే దళిత క్రైస్తవులకు సవరించాలని డిమాండ్ చేసారు. టీ యూ సి పి ఎ స్టేట్ సెక్రటరీ గొనె సల్మాన్ వారు కూడా ఈ విషయంలోనే డిమాండ్ చేసారు అల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ క్రైస్తవ హక్కులను కాపాడాలని , సమానత్వాన్ని కొనసాగించాలని సుప్రీం కోర్ట్ తీర్పును పునర్విచరణ జరపాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో జిల్లా క్రైస్తవ నాయకులు మండల నాయకులు , పాస్టర్స్ అనేకమంది క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొని ఫ్లాక్ కార్డ్స్ తో స్లొగన్స్ తో పాల్వంచ ఆర్ సీ ఎం చర్చ్ నుండి దమ్మపేట సెంటర్ వరకు ర్యాలీ గా నిరసన తెలియజేసారు.

# కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్1:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి అందిచిన సేవలు చిరస్మరనీయమని మాజీ కౌన్సిలర్ పీ. సంజయాదవ్, జై భవాణియువజన సంఘం అధ్యక్షుడు కుందేళ్ల భిక్షపతిలు అన్నారు. శంషాబాద్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు సిన కార్యక్రమంలో మధవరెడ్డి దంపతులను స్థానికులు, సహచర లెక్చరర్లు శాలువాలు, పూలమాలలతో సన్మాణించారు. ఈ కార్య పాల్గొన్న సంజయాదవ్, భిక్షపతిలు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ మాధవరెడ్డి కళాశాల ఎదుట విద్యార్థులు ఆడుకోవడానికి దునాతన మైన మైదానం ఏర్పాటు చేయించడంతో పాటు మొక్కలు నాటించే కార్యక్రమాలతో




పాటు విద్యార్థులు బాగా చద అనేకరకాలైన ఏర్పాట్లు చేశారని కొనియాడారు. మిగితా లెక్చరర్లు మాట్లాడుతూ మాధవరెడ్డి ని మిగితా లెక్చర్లు దర్శంగా తీసుకొని ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన బృంధి కృష్ణతో పాటు లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సామ్యూల్ బెనిడిక్ట్ ఇస్రాయిల్ పాల్

**మీడియా టుడే మధిర:**



మధిర నూతన కమిషనర్ గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన సామ్యూల్ బెనిడిక్ట్ ఇస్రాయిల్ పాల్. అనంతరం మున్సిపల్ చైర్మన్ సుజాతను తమ స్వగ్రామమలో పూలవకేత్తో మర్యాదపరంగా కలిసి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మదిర మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అండర్ డ్రైనేజీ పనులతో పాటు మున్సిపల్ లో జరుగుతున్న అనేక కార్యక్రమాలు వివరాలను చైర్పర్సన్ కమిషనర్ కు వివరించారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి కార్యక్రమం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆశయాలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఎక్కడ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ అభివృద్ధిలో తగు పాత్ర వహిస్తానని అవినీతికి తావు లేకుండా తమతో కలిసి పని చేస్తానని చైర్పర్సన్కు హామీ ఇచ్చారు

## చేవెళ్ల ఎంపీడీవోగా బన్సీలాల్

**చేవెళ్ల, జూన్ 1 (మీడియా టుడే):**



చేవెళ్ల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బన్సీలాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు చేవెళ్ల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన హిమబిందు బదిలీపై మొయినాబాద్‌కు వెళ్లడంతో, ఆమె స్థానంలో బన్సీలాల్ నియమితుల య్యారు. గతంలో ఫరూక్‌నగర్ ఎంపీడీవోగా సేవలందించిన బన్సీలాల్, సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతి నిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బన్సీలాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.

## నూతన ఇండ్ల గృహప్రవేశా కార్యక్రమానికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 1 :**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశా కార్యక్రమాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఆధ్వర్యంలో డొంకేశ్వర్ మండలం అన్నరం గ్రామంలో పద్మ రెడ్డి, ప్రియాంక నూతన ఇండ్లు గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల దంపతులకు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆశ సొంత ఇల్లు ఉండడమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ఆశతో కార్యక్రమాలు చేపడుతుందని పేరు ఏది అయినా ప్రభుత్వ సంకల్పం ఒకటి అని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ సంజీవ్, బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సురేందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గంగసరా మురళి, మరంపల్లి సర్పంచ్ గంగాధర్, కల్లెం సంతోష్ రెడ్డి, చిన్న, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా నూతన డిఆర్ఓగా రాథోడ్ రమేష్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్01**



నిర్మల్ జిల్లా నూతన డిఆర్ఓగా రాథోడ్ రమేష్ భద్యతలు సోమవారం చెపట్టారు.బాధ్యతలు స్వీకరి ంచిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**మర్కుక్ మీడియా టుడే (జూన్ 1)**



మర్కుక్ గ్రామంలో రెడ్డమైన నర్సింలు తండ్రి రాములు కుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్ రూపాయలు 28,500ను మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలోసాయి రెడ్డి సంజీవరెడ్డి, పుట్ట ఆంజనేయులు, శేఖర్ ,తులసి, భాస్కర్ ,మైసి గారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన అజీస్



**తానూర్ జూన్ 01 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

తానూర్ మండలం హిప్పెల్లి గ్రామంలో ఏడు సంవత్సరాల గ్రామానికి సేవలందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి దత్త రెడ్డి మొగిలి గ్రామానికి బదిలీ కావడంతో హిప్పెల్లి గ్రామానికి కొత్తగా వచ్చిన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన అజీజ్ ను, దానితో పాటు బదిలీ పై వెళ్తున్న కార్యదర్శి దత్త రెడ్డి ను సర్పంచ్ శివ్ రామ్ గంగసాగర తో పాటు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు రాజీవ్ పటేల్, దత్తు, నాయకుడు లక్ష్మణ్, అంబదాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 148 ఫిర్యాదులు

**నిజామాబాదు జూన్ 1 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా



పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో రాజదాని బ్యాంకు ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్1**

రాజదాని బ్యాంకు సేవలను ప్రజలు ఉపయోగించు కోవాలని ఆ బ్యాంకు చైర్మన్ వేమిరెడ్డి నర్సింహ్మారెడ్డి అన్నారు. శంషాబాద్ జోన్ కేంద్రంలోని మధురానగర్ బస్తీలో రాజదానిబ్యాంకు 11వ బ్యాం కును ఆయన ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ వాసుల సౌకర్యార్థం ఇక్కడ 11వ బ్రాంచ్‌ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం బ్యాంకు సీఈవో పీ. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ మా బ్యాం కు మొత్తం 550 కోట్ల వ్యాపారం చేశామన్నారు. అందులో 300 కోట్ల రూపాయలు డిపాజిట్లు చేశామన్నారు. గత 27 సంవత్సరాల నుంచి తమ బ్యాంకు అన్ని



బ్రాంచిల్లో ఉత్తమమైన సేవలు అందించామన్నారు. తమ బ్యాంకులో డి పాజిట్ల పైన 9.5 వడ్డీ అందిస్తున్నామన్నారు. ఖాతాదా రులకు సేలం దిస్తున్నామని బ్యాంకులో అకౌంటు తెరిచి సేవలు అందుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ. సుధీర్రెడ్డి, బీ. రాంరెడ్డి, ఘన్యాంబాటి, కే. శ్రీరాములు, ఎల్. విజయ్ గోపాల్రెడ్డి, ఏ.జైపాల్రెడ్డి, జీ. క్రాంతిరెడ్డి, బి. నర్సింగ్గారావు, పీ. నర్సింహ్మారెడ్డి, సత్యం, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా చందన బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం ,జూన్ 01( మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా చందన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఐటిడీఏ భద్రాచలం కార్యాలయంలో ఇన్‌చార్జి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ ఆమెకు బాధ్యతలను అధికారికంగా అప్పగించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీమతి చందన ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ ఆమెకు అభినందనలు తెలియజేసి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి**

**పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో /జూన్ 1.**

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్, భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ వేడుకల్లో పోలీసు శాఖ తరపున నిర్వహించే పరేడ్ ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా ఉండేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.కవాతులో పాల్గొనే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యం, క్రమశిక్షణను ప్రతిబింబించే విధంగా వ్యవహరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పరేడ్ కమాండర్ మరియు పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఅందజేత


**మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి**



**మర్కూక్ జూన్ 01(మీడియా టు డే )**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.మర్కూక్ గ్రామానికి చెందిన రెడ్డమైన నర్సింలు తండ్రి రాములు 28500 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన చెక్కును మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సాయి రెడ్డి సంజీవరెడ్డి, పుట్ట ఆంజనేయులు,శేఖర్, తులసి భాస్కర్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర ఇల్లు కార్యక్రమం లో సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



నిజామాబాదు జూన్1 (మీడియా టుడే ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిర ఇల్లు కార్యక్రమం లో ఈరోజు బాల్కొండ మండలంలో బస్సపూర్ గ్రామంలో బాలమణి భాస్కర్ , బండారి శ్యామల మల్లయ్య ల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల ప్రెసిడెంట్ సట్ల ప్రవీణ్ మాజీ ప్రెసిడెంట్ గున్నాల వెంకటేష్ గౌడ్ బస్సాపూర్ గ్రామ సర్పంచు శ్రీనివాస్ వివిధ గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

**సర్వాయి పాపన్న గౌడ యూత్ అసోసియేషన్**

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 01)**



గూడూరు పట్టణ కేంద్రంలో హై స్కూల్ క్రాస్ వద్ద సర్వాయి పాపన్న గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన చేపట్టిన ఈ మహోత్తర కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని దాతగా బుడిగే సతీష్ ప్రకటించడం జరిగింది ఇందుకుగాను గౌడ యూత్ అసోసియేషన్ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా శాలవతో సన్మానించి భవిష్యత్ తరాల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు బుడిగే సతీష్ చేపట్టాలని గౌడ యూత్ అసోసియేషన్ మరియు గౌడ కుల పెద్దలు అభినందించారు ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్ ఉపాధ్యక్షులు పానుగంటి రామకృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్ కోశాధికారి పూజారి సందీప్లతోపాటు గౌడ కుల పెద్ద మనుషులు మెరుగు మల్లయ్య సమ్మెట సాంబయ్య పానుగంటి వీరస్వామి సమ్మెట వెంకటయ్య మెరుగు కట్టమలు గోడిశాల సారయ్య పొన్నం వెంకన్న తాళ్లపల్లి రవి బాలగోని శ్రీధర్ బత్తునీ శంకర్ ముంజల సదానందం పూజారి విష్ణు పుల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన పరేడ్ గ్రౌండ్



**నిజామాబాదు జూన్1 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మిస్తాం

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**నడిగుడెం,జూన్01(మీడియా టుడే)-:** నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల కు గృహప్రవేశాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతలు ఉన్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత నాదేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు మంజూరు చేస్తూ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రామచంద్రపురం, నడిగూడెం,కేశవపురం, వేణుగో పాలపురం, బృందావనపురం, సర్పంచులు చక్రాల పిచ్చయ్య,దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,వేల్పుల సోమయ్య, కంభంపాటి సరిత చైతన్య, పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి,మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవబత్తిని రమేష్ ప్రసాద్ అరుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి,రాముని విజయవర్ధన్ రెడ్డి, మొక్క బిక్షపతి,గడ్డం మల్లేష్ యాదవ్,ముదిరెడ్డి వెంకట్ రెడ్డి, పాతకోట్ల నాగేశ్వరరావు, ఎలుగూరి నాగరాజు, దున్న లింగయ్య,గ్రామశాఖ అధ్యక్షులు గురువారెడ్డి,సొమగాని రవి,కాసాని శివలింగం, భారీ వెంకన్న, చేకూరి శివ,కాసాని శివకృష్ణ,మంచికంటి వెంకటరెడ్డి,బందారపు మల్లికార్జున ,తహసిల్దార్ సూరయ్య,ఎంపీడీవో మాల్సూర్ నాయక్ హౌసింగ్ అధికారులు జై మూర్తి, లలిత, పిఆర్ డిఇ హర్ష, ఏఈ లావణ్య,పంచాయతీ కార్యదర్శి పృథ్వీ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# మీర్జాపూర్‌లో గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## అర్హులందరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే టీఆర్ఆర్

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 1 :-**
పూడూరు మండలం మీర్జాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐదు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి శాశ్వత నివాస సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఎమ్మెల్యే అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు మంజూరు చేసి తమ జీవితంలో ఒక పెద్ద కలను నెరవేర్చినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**- పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు**

**- అమరవీరుల స్తూపం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచన**



**వికారాబాద్, మీడియా టుడే జూన్ 1:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న అధికారిక వేడుకలకు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పరేడ్ రిహార్సల్స్‌ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పరేడ్ ప్రదర్శనను క్షుణ్ణంగా గమనించిన ఎస్పీ, వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.రిహార్సల్స్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. పోలీస్ శాఖ నిర్వహించే పరేడ్ ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా ఉండేలా ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ తమ వృత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి పరేడ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్యక్రమ వేదిక పరిసర ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ మార్గాలను పరిశీలించిన ఎస్పీ, ప్రజాప్రతినిధులు, వీఐపీలు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికా రులకు సూచించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించే అమరవీరుల స్తూపం వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బందోబస్తుతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్, ఆర్ఐ నాగరాజు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాదు జూన్1 (మీడియా టుడే ప్రతినిధి)**
నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేశారుప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలిపారు.. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు. వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 32 ఫిర్యాదు లను స్వీకరించారు.

# నిర్సబ్ తండాలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే డా. టి. రాంమోహన్ రెడ్డి ఆదేశాలతో అభివృద్ధి పనుల ప్రారంభం**

**పరిగి మీడియట్ టుడే జూన్ 1 :-**
చౌడాపూర్ మండలం నిర్సబ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే డా. టి. రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, గ్రామ సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ చింగు, వార్డు సభ్యులు రాజ్‌కుమార్, రవి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతోందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి ఎమ్మెల్యే డా. టి. రాంమోహన్ రెడ్డి నాయకత్వంలో




గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**మణుగూరు ఏరియాలో ముగ్గురు**

**ఉద్యోగులకు 'బెస్ట్ ఎంప్లాయిూ' అవార్డులు**




**మణుగూరు,జూన్ 01( మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం--2026 సందర్భంగా మణుగూరు ఏరియాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ,వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించిన ముగ్గురు ఉద్యోగులను "బెస్ట్ ఎంప్లాయిూస్"గా ఎంపిక చేసినట్లు వెల్లడించింది.ఈ సందర్భంగా ఏరియా ఇండస్ట్రియల్, నాన్ ఎగ్జిక్యూటివ్ మరియు సూపర్‌వైజర్ విభాగాల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఘనంగా సన్మానించనున్నారు.ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారు ,ఏరియా ఇండస్ట్రియల్ విభాగం: ఆర్. శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్, మణుగూరు ఏరియా,నాన్ ఎగ్జిక్యూటివ్ విభాగం: గంగారం సన్మతులు, కన్వేయర్ అటెండర్, కేసీహెచ్‌పీ,సూపర్‌వైజర్ విభాగం: ఎం. వెంకట రమణ, డీజీఎఫ్‌ఎం (ఓవర్‌మాన్), పీకేఓసీ--2, మణుగూరు ఏరియా, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ ముగ్గురు ఉద్యోగులను ప్రత్యేకంగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, పనితీరును గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు పేర్కొంది.

# దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాంత కుమార్‌కు ఘన సన్మానం

**పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటాం**

**- గ్రామ కమిటీ అధ్యక్షుడు బడెంపల్లి నరేష్**



**పరిగి మీడియా టుడే జూన్ 1 :-**
దోమ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శాంత కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బడెంపల్లి నరేష్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా బడెంపల్లి నరేష్ మాట్లాడుతూ, పార్టీ కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, మండల అధ్యక్షుడు శాంత కుమార్ ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచనలను తప్పకుండా పాటిస్తామని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు ఇచ్చే ప్రతి పిలుపుకు సిద్ధంగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు శాంత కుమార్ మాట్లాడుతూ, తనకు సన్మానం చేసిన బడెంపల్లి నరేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వెల్దుర్తి నూతన తహసిల్దార్‌గా విజయలక్ష్మి

**జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు.. నేడు బాధ్యతల స్వీకరణ**



**మెదక్ జిల్లా, వెల్దుర్తి:**
జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం వెల్దుర్తి మండల నూతన తహసిల్దార్‌గా విజయలక్ష్మి నియమితుల య్యారు. సోమవారం నాడు వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్న విజయలక్ష్మి గారికి రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు శు భాకాంక్షలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

# ప్రమాద బాధితులకు అండగా సాయిజెన్ శేఖర్

**- రూ.81,500 ఆర్థిక సాయం, ఆస్పత్రి బిల్లులోనూ తగ్గింపు**




**ఉప్పల్, జూన్ 1 (మీడియా టుడే ప్రతినిధి):**
రాఘవేంద్ర నగర్ పోచమ్మగుడి సమీపంలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొలుసుల శోభ, కుంచం రాజులకు ఆర్థిక సహాయం అందింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ చొరవతో చికిత్స నిమిత్తం డీఈ ఉమామహేశ్వరి నుంచి రూ.31,500, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ నుంచి రూ.20,000 అందజేశారు.అదనంగా సాయిజెన్ శేఖర్ స్వయంగా రూ.10,000 సాయం చేశారు. అలాగే శివ నర్సింగ్ హోమ్ వైద్యుడు డాక్టర్ రమేష్‌తో మాట్లాడి ఆస్పత్రి బిల్లులో రూ.20,000 తగ్గింపు కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, గొలుసుల ఎల్లయ్య, గొలుసుల వెంకటయ్య, కుంచపు పల్లపు రాజు, చంద్రమౌళి రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి శైలికి మరింత దగ్గరగా ఉండేలా ముఖ్యాంశాలను మాత్రమే ఉంచి సవరించాను.

## మానవత్వం చాటుకున్న జాకారం గ్రామ ప్రజలు
## బాధిత కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సాయం



**ములుగు, జాకారం జూన్ 01(మీడియా టుడే )**

ములుగు జిల్లా జాకారం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన కలవల అర్జున్ కుటుంబానికి జకారం ఊరి ప్రజల సహకారంతో వార్డు మెంబర్ కొమ్మురాజు వెంకన్న అండగా నిలిచారు. కష్టాల్లో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో గ్రామస్తులంతా కలిసి విరాళాలు సేకరించారు. ఆ సాయాన్ని జకారం వార్డు మెంబర్ కొమ్మురాజు వెంకన్న చేతులమీదుగా ఊరి ప్రజల తరపున బాధిత కుటుంబానికి అందజేశారు. ఇందులో భాగంగా 25 కేజీల బియ్యం, 5 కేజీల వంట నూనె మరియు రూ. 5,500/- నగదును వారికి అందజేసి భరోసా కల్పించారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి గ్రామస్తులు అంతా ఏకమై అండగా నిలవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామదీపికలసమస్యలనువెంటనే పరిష్కరించాలి
### గ్రామ దీపికల సంఘం నాయకురాలు పార్వతి బాయ్



**నేలకొండపల్లి జూన్ 1మీడియా టుడే**

గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, సి సి లు గా పదోన్నతి పలు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామ దీపికలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలుసోమవారానికి 11వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పార్వతి బాయ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల,ఆశా వర్కర్ల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు జరపలేదని ఆయన కోరారు కోరారు.గ్రామ దీపికల న్యాయమైన సమస్యలైన కనీస వేతనం ఇవ్వాలని.ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని.ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పించాలని. అర్హత కలిగిన వివో ఏ లకు సీసీలుగా పదవున్నతి కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వివో యూనియన్ నాయకులు, శ్రీలక్ష్మి. ఉమామహేశ్వరి. శేషమ్మ సుధారాణి. తదితరులు ఉన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణా

**మహబూబ్‌నగర్. జూన్01(మీడియా టుడే):**

-మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణా శిభిరానికి పరిగి శాసనసభ సభ్యులు టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గండీడ్ మండలంలోని అన్నీ బూత్ లెవెల్ ఏజెంట్స్ హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగుల అనంత లక్ష్మా రెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**నాగార్జునసాగర్, నల్లగొండ జిల్లా మీడియా టుడే)**



నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని, తిరుమలగిరి సాగర్ మండలంలో, గరికినట్టు తండా గ్రామం నందు "ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ" కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గశీ శాసన సభ్యులు, జై వీర రెడ్డి, ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు ,కాంగ్రెస్ యువజన నాయకులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు మండల నాయకులతో పాటు కలిసి హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి,ఆయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర హౌసింగ్ మినిస్టర్ గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ధన్యవాదాలు అని తెలియజేసినారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్ మరియు ఉప సర్పంచ్ మలోతు రవీందర్ నాయక్

**కామారెడ్డి జిల్లా జూన్ 1.**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము గత 20 సంవత్సరాలుగా గుడిసెలో ఉన్నటువంటి మి గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఎలాంటి సాయం చేయలేదు కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు సహాయం చేయడం జరిగింది దీనివల్ల మాకు చాలా సంతోషం గ ఉన్నది అని పేర్కొన్నారుమమ్మద్ ఖాసిం షరీఫ్ మోహిన్ షాదుపూర్ తండా గృహప్రవేశాలు చేసిన గ్రామ సర్పంచి సీతారాం ఉప సర్పంచ్ మలోత్ రవీందర్ పంచాయతీ సెక్రెటరీ భరద్వాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు మంజుల రవీందర్ వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది

# ప్రజావాణిలో వినతుల వెల్లువ

**- 14 ఫిర్యాదుల స్వీకరణ.. సత్వర పరిష్కారానికి ఆర్డీవో ఆదేశాలు**

**చేవెళ్ల జూన్ 01 (మీడియా టుడే):**



ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదేశించారు. చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 14 ఫిర్యాదులు అందాయి. అందిన వినతుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 7, పింఛన్లకు సంబంధించినవి 5, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించినది ఒకటి, పౌర సంబంధాల శాఖకు సంబంధించినది ఒకటి ఉన్నట్లు అధికారులు తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, సమస్యల పరిష్కారానికి ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యల వివరాలను దరఖాస్తుదారులకు రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి సమర్థ వేదికగా నిలుస్తోందని పేర్కొంటూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలువినతి పత్రం అందజేసిన ఐరేని సందీప్



**: కామారెడ్డి జిల్లా జూన్ 1**

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలువినతి పత్రం అందజేసిన ఐరేని సందీప్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, సీనియర్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయవలెనని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి నేను ఐరేని సందీప్ ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనల మేరకుఫిర్యాదు చేయుచున్నానుఉమ్మడి నిజామాబాద్ జిల్లా మరియు కామారెడ్డి నియోజకవర్గంలో గత నాలుగున్నర, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, వేలాది మంది కార్యకర్తలకు మార్గదర్శకులుగా నిలిచిన రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మమ్మద్ అలీ షబ్బీర్ గారిపై పిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలు పార్టీ శ్రేణుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయిగడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ లో వాడిన పదజాలం కాంగ్రెస్ పార్టీ సంస్థ గౌరవాన్ని తగ్గించే విధంగా ఉండడమే కాకుండా, బిజెపి ఎమ్మెల్యే వాడిన పదజాలాన్ని తను కూడా వాడి బిజెపి ఎమ్మెల్యేను సమర్థిస్తున్నట్టుగా ఉంది ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కించపరిచే విధంగా పబ్లిక్ గా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం క్రమశిక్షణ రాహిత్యమేపార్టీలో కొనసాగుతూ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించడం, సీనియర్ నాయకుల ప్రతిష్టను దెబ్బతీయడం, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఆయన ప్రవర్తన కొనసాగుతోంది. గతంలో ఇతర పార్టీల్లో కూడా ఇలాంటి వివాదాస్పద వైఖరి కారణంగా పార్టీ నుండి సస్పెండ్ కు గురైన వ్యక్తి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కూడా అదే ధోరణిని కొనసాగించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందిఇది మొదటిసారి కాదు. ఇప్పటికే పలుమార్లు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే విధంగా వ్యాఖ్యలు చేసినప్పటికీ మార్పు కనిపించకపోవడం బాధాకరం. ఇలాంటి చర్యలు కార్యకర్తల్లో అయోమయాన్ని సృష్టిస్తూ ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే పరిస్థితిని తీసుకొస్తున్నాయి అందువల్ల పార్టీ గౌరవాన్ని, కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని కాపాడేందుకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పై తక్షణమే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయవలసిందిగా కామారెడ్డి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మరియు పార్టీ శ్రేణుల తరపున వినమ్రంగా కోరుతున్నాము ఇందులో సీనియర్లపై అనుచితంగా మాట్లాడిన వీడియోను జత చేస్తున్నాము ఇతని గత చరిత్ర మొత్తం అక్రమాలు చేయడం బెదిరించడం భూకబ్జాలు చేయడం పేలుడు పదార్థాల వ్యాపారం చేయడం జైలుకు వెళ్లి రావడం మున్సిపల్ చైర్మన్ భర్తగా ఉండి అందులో దొంగతనంగా మున్సిపల్ పాత సామాన్లు అమ్ముకోవడం 420 కేసులు ఎన్నో నమోదయ్యాయి అతను కాంగ్రెస్ పార్టీలో తన అక్రమాలకు కప్పిపుచ్చుకోవడం తన ఆత్మ రక్షణ కోసమే పార్టీలో కొనసాగు తున్నాడు తప్ప పార్టీ శ్రేయస్సు కోసం పార్టీ అభివృద్ధి కోసం మాత్రం లేదు ఇప్పటికైనా ఇతడిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ మనుగడకే కష్టమవుతుందిఅని అన్నారు

# అపార్ట్మెంట్ల ముసుగులో అక్రమ ఇసుక డంపులు

**రామాయంపేటలో యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక వ్యాపారం**

**చర్యలు తీసుకున్నా ఆగని ఇసుక మాఫియా**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 1**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో అక్రమ ఇసుక వ్యాపారం హద్దులు మీరుతూ యథేచ్ఛగా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఇసుక మాఫియా తన కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని కొత్తగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ల మధ్య భారీగా ఇసుక డంపులు ఏర్పాటు చేసి, అవి నిర్మాణ అవసరాల కోసమే నిల్వ చేసినట్లుగా కనిపించేలా మాఫియా కొత్త ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికారులు, ప్రజలు సైతం వాటిని సాధారణ నిర్మాణ సామగ్రిగా భావించే పరిస్థితి నెలకొంది.నదులు, వాగుల నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ముందుగా మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో నిల్వ చేసి, అక్కడి నుంచి ట్రాక్టర్ల ద్వారా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రవాణా అధికంగా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా లక్షల రూపాయలు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న లారీలు, ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేయడంతో పాటు జరిమానాలు కూడా విధించారు. అయినప్పటికీ అక్రమ రవాణా మాత్రం ఆగకపోవడం గమనార్హం.



అధికారుల తనిఖీలకు చిక్కకుండా కొత్త మార్గాలను అనుసరిస్తూ ఇసుక మాఫియా తమ కార్యకలాపాలను కొనసాగిస్తోందని విమర్శలు వ్యక్తమవు తున్నాయి.అక్రమ ఇసుక నిల్వలు, రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలైతేనే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బాడీ ఫ్రీజర్ అందజేత



**రాయికల్-మీడియా టుడే-జూన్ 1:**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి ఎనుగంటి రాములు కుమారుడు ఎనుగంటి జగన్ వారి తాత నానమ్మల జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్ ను సోమవారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా రామాజీపేట పాలకవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సేవ భావంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, మానవ సేవయే మాధవ సేవ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంథారపు మహేష్, ఉపసర్పంచ్ ఇద్దాం సుధీర్ రెడ్డి, దాత ఎనుగంటి రాములు, మాజీ సర్పంచులు వాసరి రవి, దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు, వార్డ్ సభ్యులు చిలివేరి జల, ఏనుగంటి లావణ్య, మర్రి కళ్యాణి, కంటే భూమేష్, తోట్లే విష్ణు, నాయకులు కోలరాజు, అనుపురం సత్యం గౌడ్, దుగ్యాల రమాపతిరావు, యాచమననేని సంతోష్ రావు, లక్ష్మీపతి రావు, రాజేశ్వర్ రావు, ఏనుగంటి రవి, బర్కం మల్లేశం, ఎలిగేటి అనిల్ కుమార్, గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగరాజు, రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 1:**
రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజం(50) ఎస్సారెస్పీ కాలువలో పడి మృతి చెందినట్లు ఏఎస్సై దేవేందర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం రాజం మతిస్థిమితం లేక అటు ఇటు తిరుగుతూ ఉండేవాడు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నాడు. ప్రతిరోజు ఉదయం ఎటేటో తిరుగుతూ ఇంటికి వచ్చేవాడు కాదు అతని ఆచూకీ గురించి అతని భార్య గుమ్ముల భూమక్క వెతికి సాయంత్రం వరకు తీసుకువచ్చేది. మే 27న రాత్రి సమయంలో రాజం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఉదయం వరకు ఇంటికి తిరిగి రానందున అతని గురించి కొడుకులు భార్య చుట్టుపక్క గ్రామాలలో బంధువులతో ఎంత వెతిన ఆచూకీ దొరకలేదు....భర్త ఆచూకీ గురించి వెతికే క్రమంలో సోమవారం వడ్డెర కాలని శివారులో ఎస్సారెస్పీ కాలువలో వ్యక్తి చనిపోయి ఉన్నాడనే సమాచారం మేరకు అక్కడకు వెళ్ళి కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం చూసి, అతడు వేసుకున్న బట్టలను ఆధారంగా తన భర్త అని గుర్తుపట్టినట్లు... మృతుడు మతిస్థిమితం సరిగా లేనందున బహుశా వడదెబ్బతో, లేదా వేరే ఇతర కారణాలతో చనిపోయి ఉండవచ్చని, తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య అయిన గుమ్ముల భూమక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దేవేందర్ తెలిపినారు.

## కోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 1 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు కోమన్ పల్లి గ్రామంలో లబ్ధిదారులైన పల్లికొండ లక్ష్మి, నిమ్మ ధనలక్ష్మి, మగ్గిడి లక్ష్మి, మగ్గిడి మమత, గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ బొల్ల పల్లికావ్య ప్రవీణ్ గౌడ్ ముఖ్య అతిథులుగా ఏఈ నితీష్, పంచాయతీ సెక్రెటరీ నవీన్, వార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆదిలాబాద్ జిల్లా నూతన విద్యా శాఖా ఆధికారిగా డి మాధవి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్01**



ఆదిలాబాద్ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా డి మాధవి సోమవారం బాధ్యతలు స్వీకారించారు. ఈ సందర్భంగా సాయంత్రం క్యాంపు కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, విద్యా అభివృద్ధి పథకాలు, అలాగే విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాల అమలులో పరస్పర సమన్వయంతో పనిచేయాలని డి ఈ ఓ కు కలెక్టర్ సూచించారు.

## ముతాపురంగ్రామంలో ఇందిరమ్మ ఇళ్లగృహప్రవేశాలు



**నేలకొండపల్లి జూన్ 1 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో 30 ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కృషితోమంజూరయ్యాయి ఇందిర ఇళ్ల ను పూర్తి చేసి సోమవారం గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నామవరపు అలేఖ్య.మందుల స్రవంతి. నామవరపు నగేష్.శ్యామలేటి పద్మ.శ్యామలేటి రాధా రాణి.నామవరపు జయమ్మ. ఇళ్ళను ఈరోజు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటాపురం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లినేని వెంకటేశ్వర్లు. గుడిమళ్ల వెంకటలక్ష్మి. ఎల్లూరి కోటేశ్వరి. ఎల్లవుల కేతమ్మ.భూక్యా లక్ష్మణ్. సిడిసి డైరెక్టర్ గుడిమళ్ళ మధు. గ్రామ పంచాయితీ కార్యదర్శి పిట్టా నాగస్వరూప్ రెడ్డి. ముతాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏలూరు రామారావు. కట్టా రాజేష్. మోటాపురం లిఫ్ట్ కమిటీ చైర్మెన్ నంబూరి ప్రసాదు.మాలోతు రంగా.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముతాపురం గ్రామానికి 30 ఇళ్లు మంజూరుచేయించిన పొంగులేటి శీనన్నకు ముతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ముతాపురం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముతాపురం గ్రామానికి రెండవ విడతలో 30 ఇళ్లని మంజూరు చేయాలని చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ గుడిమళ్ల మధు. మోటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లినేని వెంకటేశ్వర్లు. మంత్రిశ్రీనివాస్ రెడ్డిని కోరారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**ఏ గూడెంలో గుడిసె లేకుండా పక్కా ఇల్లు నిర్మిస్తాం...**

**ఇందిరమ్మ ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పూర్తి చేయాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**





**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్01( మీడియా టుడే ):**
రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొలాం కొఠారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క) జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, పార్లమెంటు సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, గ్రామ సర్పంచ్ మడావి సంపాబాయి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలందరికీ ప్రభుత్వం నుంచి అమలు చేసే ప్రతి పథకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ఆదివాసీల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆదివాసీల జీవితాలలో వెలుగులు నింపుతామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ సమన్వయంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని గూడాలు, ఆదివాసి ప్రాంతాలలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏ గిరిజన గూడెంలో గుడిసె లేకుండా పక్క ఇండ్లు నిర్మిస్తామని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇల్లు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నామని, 1 లక్ష ఇండ్లు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, 2 లక్షల 50 వేల ఇండ్లతో 2వ విడత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి అర్హత గల ప్రతి ఆదివాసి గిరిజనులకు ఇల్లు కేటాయించి నిర్మించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను ఇంటి పెద్దగా గుర్తించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేస్తూ స్వయం సహాయక సంఘాల మహిళల రుణ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో భాగస్వాములను చేయడం జరుగుతుందని, మహిళలను బస్సులకు యజమానులను చేస్తూ రాష్ట్రంలో 1 వేయి బస్సులను కేటాయించడం జరిగిందని, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలకు అవకాశం కల్పించి ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హత గల ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు పొందిన వారు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్య ఎంతో అవసరమని, ఆదివాసి గిరిజనులు తమ పిల్లలను తప్పకుండా చదివించుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తమ సంపాదనను పొదుపు చేసుకోవాలని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను తెలుసుకొని సమకూర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో మారుమూల గ్రామానికి వచ్చి ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసి పి వి టి జి గూడాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కూడు – గూడు – గుడ్డ అందించడంతో పాటు పిల్లలందరికి సరైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కేటాయించడం జరిగిందని, జిల్లాలో జనాభా ప్రాతిపదికన అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొలాం కొఠారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో గల సిడం కన్నీబాయి, టేకం పగ్గుబాయి, ఆత్రం పోచుబాయి లకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. అనంతరం గ్రామంలో షియర్ వాల్ సాంకేతికతతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా నెగ్గలేకనే ఈటలపై దుష్ప్రచారం: జిల్లాల తిరుమల్ రెడ్డి

**. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించరు**

**... బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 1):**
తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లాల తిరుమల్ రెడ్డి విమర్శించారు. ఈటల రాజేందర్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన ఈటల రాజేందర్‌పై రాజకీయ మరుగుజ్జులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని నాయకులు పోస్టర్ల రూపంలో బురదజల్లే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఈటల రాజేందర్ చేసిన పోరాటాలు, ప్రజల కోసం సాగించిన ఉద్యమాలు రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. హుజూరాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు విశేష ఆదరణ ఉందని తెలిపారు. బీజేపీలో ఈటల రాజేందర్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు వ్యక్తులు అసూయతో, వ్యక్తిగత ద్వేషంతో పార్టీని బలహీనపరిచే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోస్టర్ల పేరుతో జరుగుతున్న దుష్ప్రచారాలతో ప్రజల హృదయాల్లో ఆయన స్థానం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దుష్ప్రచారం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాల తిరుమల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్‌కు బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతమైతే అధికారంలోకి వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.

# ఫిర్యాదు దారుల సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేయాలి

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 పిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 01**
ఫిర్యాదు దారుల సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ అన్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాలనుండి 33 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి బాదితుల సమస్యలను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఎస్పీ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ఉన్న నమ్మకం మరింత పెంపొందించబడుతుందని, ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవం పెరుగుతుందని తెలిపారు. బాధితులకు అన్యాయం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ప్రశాంతమైన వాతావరణంలో జిల్లా కొనసాగడానికి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని, వాటిని తుడిచి పెట్టే దిశలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని తెలిపారు గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వచ్చిన పిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సేవా చేయడం జరుగుతుందని అన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103